# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

గురువారం
26 మార్చి 2026


# స్వయం సహాయక గ్రూపు వి.వో.లు 40 లక్షల కుంభకోణం?

## కుంభకోణంపై తక్షణమే విచారణ చేపట్టాలి

### సాక్షాధారాలతోని డి.పి.ఓ. అధికారికి ఫిర్యాదు... మహిళా సంఘాలకు జిల్లా కలెక్టర్ న్యాయం చేయాలి

**ఆర్మూర్, మార్చి 25 (నినాదం):**

నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రం లోని ఉప్పులూరు గ్రామంలో గ్రూపు మహిళ సంఘాల అభివృద్ధికి కృషి చేసేందుకు, ఆడిట్,లావాదేవీలు, సక్రమంగా విధులు నిర్వహించేందుకు వివో లా నియమిస్తారు. అలాంటి వివోలే 40 లక్షల కుంభకోణం కు పాల్పడడం, ఇట్టి కుంభకోణం వెలుగు చూడడం, కుంభకోణంపై తక్షణమే విచారణ చేపట్టాలని మహిళా సంఘాల గ్రూప్ మహిళలు సాక్షాదారులతో డిపిఓ అధికారికి ఫిర్యాదు చేయడం, కుంభకోణానికి పాల్పడ్డ వివోలపై నిత్పక్షపాతంగా, విచారణ చేపట్టాలని పలువురు గ్రూపు మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే భువనేశ్వరి గ్రూప్, వాసవి గ్రూప్ సభ్యులు, చిట్యాల గంగు రాజశ్రీ ఆరోపిస్తున్నారు.గత 2019 కరోనా టైం లో ప్రతి డాక్రా గ్రూప్ కుటుంబ సభ్యుల అవసర నిమిత్తం కొరకు కెసిఆర్ ప్రభుత్వం 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించింది. కానీ ఇక్కడ కథ అడ్డం తిరిగింది. ఇట్టి అవకాశాన్ని ఆసరాగా చేసుకొని,అమాయక డాక్రా గ్రూప్ సభ్యుల కు కుచ్చుటోపి పెట్టారు వివోలు నందగిరి, రమాదేవి,సువర్ణ వారి చెల్లెలు, అక్క చెల్లెలు, ఒక పథకాన్ని రచించారు. ఇరువురు ఉప్లూర్ గ్రామంలో కొన్ని సంవత్సరాల నుండి వివో లుగా డాక్రా గ్రూపులో కొనసాగిస్తూ నడిపిస్తున్నారు.అమాయక డాక్రా గ్రూప్ సభ్యులను నమ్మించి మోసం చేశారు. వీరికి అండగా ఓ ప్రముఖ నాయకుడు, బీడీ కార్మిక యజమాని అండదండలతో విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడ్డారు. డాక్రాగ్రూప్ సభ్యులకు ఒక్కొక్కరికి 30,000 రూపాయలు ప్రభుత్వం ప్రభుత్వం చేయగా, అమాయక సభ్యులను నమ్మించి,ఒక్కొక్క గ్రూపుకు 15,000 రూపాయల చొప్పున చెల్లించి, మిగతా డబ్బును ఈ ఇద్దరు 40 లక్షల వరకు కుంభకోణం చేశారని, వీరిపై పై ఆరోపణలు, వీరు మోసాలకు పాల్పడడం అంతో ఇంతో



కాదండోయ్, డాక్రా గ్రూప్ మహిళల వద్ద 500 రూపాయలకు, రెండు వేల రూపాయలు కచ్చితంగా ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేసి వసూలు చేస్తున్నారు. వివో లు గౌరవ వేతనం గత ప్రభుత్వం నుంచి, ఈ ప్రభుత్వం కూడా అందిస్తూ వస్తున్నది, అయినప్పటికీ వీరికి పింఛను 2000 రూపాయలు కూడా వస్తున్నాయి. ఒక ప్రభుత్వ కార్యక్రమంలో పనిచేస్తూ పింఛన్లు తీసు కోవడం, చట్ట విరుద్ధ నేరం ప్రభుత్వమైనప్పటికీ, తొక్కి, అధికారులను సైతం మోసం చేసి, ఇటు వివో లు గౌరవ అందుకుంటునే, అధికారులను తప్పుదోవ పట్టించి పింఛను కూడా తీసుకుంటున్నారు. దీనికి అండగా మొత్తము బీడీ కంపెనీ యజమాని కారణం అంటున్నారు. ఈ విషయాలన్నిటిపై గ్రామ యువకులు పరిశీలించి, సాక్షా ఆధారాలతోని డి.పి ఓ. అధికారికి ఫిర్యాదు చేయగా, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలకు వచ్చి తనిఖీ చేసి ఇరువురిని సస్పెండ్ చేశారు. అయితే కాంగ్రెస్ పెద్దలతో ఈ బీడీ కమిషన్ యజమాని,ఆ నాయకులకు తప్పుడు సమాచారం ఇచ్చి మళ్లీ వీరిని తీసుకోవాలని చెప్పేసి ఒత్తిడి చేశారు. ఆ యజమాని మాటలు నమ్మి డి.ఆర్. డి. ఏ. అధికారికి చెప్పి వీరిని తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయాన్ని గ్రహించిన బాసర రమేష్ యాదవ్, బిఆర్ఎస్ మైనార్టీ విభాగం నాయకులు అజాద్, 1 వార్డు మెంబర్ సాదుల్ల, అంబేద్కర్ యువజన సంఘం వకీల్ సాబ్,సుంకర విజయ్ పసుపుల లింగమూర్తి,పోతు అనిల్ కుమార్,గ్రామ యువకులు,అధికారులపై మండిపడుతున్నారు. వారిని తిరిగి వివోలు గా తీసుకున్నట్లయితే, కమ్మర్ పల్లి నడివోడ్డుపై రాస్తారోకో చేస్తామని, అధికారులను హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ 40 లక్షల కుంభకోణానికి పాల్పడ్డ వారిపై నిష్పక్షపాతంగా విచారణ చేయించి, వారిని తొలగించి, కుంభకోణం డబ్బులను తిరిగి వసూలు చేయించి, నూతన వివోలను నియమించి, కుంభకోణానికి పాల్పడ్డ వివో లనే, ఒక జిల్లా అధికారి ఒత్తిడి తీసుకురావడం పట్ల, అట్టి అధికారిని కూడా సస్పెండ్ చేయకపోతే, చిలికి చిలికి గాలి వానగా మారి, కమ్మర్ పెల్లి మండలంలోని కాకుండా జిల్లా, స్వయం సహాయక గ్రూపు మహిళలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టే అవకాశం ఉందని, మహిళా సంఘాలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టకముందే జిల్లా ప్రత్యేక చొరవ తీసుకొని, నిజాయితీ గల అధికారులతో విచారణ చేయించి, కుంభకోణం డబ్బులను తిరిగి రికవరీ చేయించి, కుంభకోణం కు పాల్పడ్డ వివోలను తొలగించి, మళ్లీ కుంభకోణం కు పాల్పడ్డ వివో లను నియమిస్తే, ఆందోళనలను ఆపే శక్తి అధికారుల కు కూడా సాధ్యం కాదనేది మేధావులు ప్రొఫెసర్లు పేర్కొంటున్నారు. జిల్లాలో నూతనంగా వచ్చిన కలెక్టర్ ఇలా త్రిపాఠి కుంభకోణం కు పాల్పడ్డ వివోలపై, విచారణ చేయిస్తారని, కుంభకోణం కు పాల్పడ్డ వివో లను తొలగిస్తారని, మహిళా సంఘ గ్రూపు మహిళలు జిల్లా కలెక్టర్పైనే ఆశలు పెట్టుకున్నారు. జిల్లా కలెక్టర్ మహిళా సంఘాల న్యాయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. మళ్లీ ఇలాంటి సంఘటనలు తలెత్తకుండా చూడాల్సిన అవసరం కూడా ఉందని పలువురు పేర్కొంటున్నారు.



# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలి

### రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలి

### ఏఐటియూసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య

**కొత్తగూడెం, మార్చి25(నినాదం)**

సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను తక్షణమే పెంపదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం కొత్తగూడెం కార్పొరేట్ లోని హెడ్ ఆఫీస్, వాటర్ సప్లై, నర్స కోటర్స్ తదితర అని ప్రదేశాల్లో కాంట్రాక్ట్ కార్మికుల సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనశీనేని సాంబశివరావు కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి సమాధానం చెప్పకుండా దాటవేత వైఖరిని అనుసరించిందని విమర్శించారు. తక్షణమే సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని, మొండి వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ నుండి అమలు చేయవలసిన ఈఎసఐ అమలు విషయంలో అధికారులు నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని కోరారు. కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా అప్గ్రేడ్ అయిన నేపథ్యంలో బి కేటగిరి వేతనాలు చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిబ్రవరి 12వ తేదీన జరిగిన సార్వత్రిక సమస్య సందర్భంగా విధించిన పెనాల్టీలను తక్షణమే రద్దు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎం చంద్రశేఖర్, సిహెచ్ శ్రీను, సుభద్ర, కళావతి, లక్ష్మి, గోపి, అప్పారావు,దుర్గ,రమణ కృష్ణవేణి,రామకృష్ణ,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పెద్దాపురంలో పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు

### రైతులందరూ సకాలంలో విచ్చేసి సద్వినియోగం చేసుకోవాలి

### పల్లె వెంకటేష్ గౌడ్ సర్పంచ్



**మునుగోడు, మార్చి 25 (నినాదం):**

మునుగోడు నియోజకవర్గం, నాంపల్లి మండలం. పెద్దాపురం గ్రామంలో, గురువారం,ఉదయం 8 గంటలకి పశువులకి గాలి కుంటు నివారణ టీకాలు వేయడం జరుగుతుంది. కావున రైతులందరు సకాలంలో విచ్చేసి సద్వినియోగం చేసుకోగలరని సర్పంచ్ పల్లె వెంకటేష్ గౌడ్ తెలిపారు.

### రైతులు పండించిన ధాన్యం, మొక్కజొన్న పంటను

# మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి





### సిపిఎం పార్టీ మధుర నియోజకవర్గ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య

**మధిర, మార్చి 25 (నినాదం):**

దళారుల దోపిడీకి రైతులను బలి చేయకుండా రైతులు పండించిన ధాన్యం, మొక్కజొన్న పంటను మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ మధిర నియోజకవర్గ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, రైతు సంఘం జిల్లా నాయకులు దివ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం తహసిల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి పంట కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ధర్నా నిర్వహించారు. అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, తహసిల్దార్ మన్నే ఉష శారద, వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వల వీరయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పంట కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పాలని ప్రశ్నించారు. ఎటువంటి షరతులు లేకుండా రైతులు పండించిన పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న ఎకరానికి 27 క్వింటాలు మాత్రమే కొంటాం అనే నిబంధనను ఉపసంహరించుకోవాలని, మొక్కజొన్న, వరి ధాన్యాన్ని రైతుల వద్ద పంట మొత్తం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలకు గోనె సంచులు, పట్టాలు ట్రాన్స్పోర్టు సమస్యలు రాకుండా కృషి చేయాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని తిరిగి పునరావృతం కాకుండా చూడాలని, నెలల తరబడి రాత్రి పగలు రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాచే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు. కాటాలను వెంటనే వేసి లారీల సమస్య తలెత్తకుండా, కుంటి సాకులు చూపెట్టకుండా ముందుగానే లారీలను ఏర్పాటు చేసి లారీల ద్వారా ట్రాన్స్ఫర్ చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ అమౌంట్ తో సహా వారం రోజులలో రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పసాల జార్జి టెన్షన్, కన్నెబోయిన శ్రీనివాసరావు, నల్లమోతు హనుమంతరావు, షేక్ లాల, దూదిగం బసవయ్య, లగడపాటి అప్పారావు, మందడపు ప్రభాకర్, కూడెల్లి నాగేశ్వరరావు, తాళ్లూరు వెంకటనారాయణ, గౌర్రాజు రాములు, నక్క పుల్లారావు, శీలం వెంకటేశ్వర రావు, పొట్టేటి వెంకటనారాయణ, తలపు రెడ్డి సీతా రెడ్డి, కోల రాములు, వెంకటనారాయణ, బోజెడ్ల శ్రీను మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎన్నో హామీలు గుప్పించి అన్ని రంగాలలో మోసం చేసిన కాంగ్రెస్

**ఆర్మూర్, మార్చి 25 (నినాదం)**



వరంగల్ రైతు డీక్లరేషన్ పేరిట ఎన్నికల్లో అన్నదాతలకు అనేక హామీలు ఇచ్చి రైతులను అడుగడుగునా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని టిఆర్ఎస్ బాల్కొండ నియోజకవర్గస్థాయి రైతు నాయకులు విమర్శించారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైనవేల్పూర్ గ్రామం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం బాల్కొండ నియోజకవర్గస్థాయి టిఆర్ఎస్ రైతు నాయకులు నాగంపేట్ శేఖర్ రెడ్డి, బద్దం నర్సారెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాజారెడ్డి, పలువురు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు డిక్లరేషన్ పేరిట అన్నదాతల ఓట్లు వేయించుకొని అధికారం లోకి వచ్చినాక మూడు సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు చేసిన ద్రోహాల జాబితా అంతులేనిది వారన్నారు.మూడు బడ్జెట్ల తర్వాత కూడా రైతన్నలకి, వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహం తీరు మాత్రం మారలేదన్నారు. అంకెల గారడీ చేస్తూ అన్నదాతలను బురిడీ కొట్టిస్తున్నది వారు ఆరోపించారు. రెండు లక్షల రైతు రుణమాఫీ అని చెప్పి అధికారంలోకి వచ్చి, సుమారు 47 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటుందని లెక్కలు వేసి, చివరికి 22 లక్షల మందికి ఇచ్చామని కేవలం 17 వేల కోట్ల రూపాయలతో చేతులు దులుపుకుందన్నారు. మొత్తంగా రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి అర కొరగా రుణమాఫీ చేసి రైతన్నలను నిండా ముంచింది అని విమర్శించారు. గత ప్రభుత్వం రైతు బంధు కింద కేవలం 10 వేల రూపాయలే ఇస్తోంది, మేము 15 వేల రూపాయలు రైతు భరోసా ద్వారా ఇస్తామని చెప్పి హామీ ఇచ్చిందన్నారు.ఇప్పుడు కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ అని చెప్పి, రాష్ట్రంలో అత్యధికంగా దొడ్డు వడ్లు పండించే వరి రైతన్నలకు తీరని మోసం చేసిందన్నారు. సన్నవడ్లు పండించిన వారికీ కుడా బోనస్ ఎగొట్టారని, అది సక్రమంగా వేయటం లేదన్నారు.ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పనులకు అనుసంధానం చేస్తామని చెప్పి ఈ హామీని కుడా అటకెక్కించిందని ఆరోపించారు. పోడు భూముల రైతులకు, అసైన్డ్ భూమి కలిగిన రైతులకు పట్టా భూములతో సమానంగా అన్ని యాజమాన్య హక్కులు ఇస్తామని చెప్పి ఇప్పటి దాకా ఒక్క మాట మాట్లాడలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 800 మందికి పైగా రైతన్నలు ఇప్పటి దాకా ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు.పాలమూరు–రంగారెడ్డి, కాళేశ్వరం వంటి పెండింగ్ ప్రాజెక్టుల నిధుల కేటాయింపులో మొండిచేయి చూపిందన్నారు. ఒక్క ఎకరాకు కూడా కొత్తగా నీరు అందించని రైతు వ్యతిరేక ప్రభుత్వం ఇదని, కాంగ్రెస్ చెప్పిన 'అభయ హస్తం' ఇప్పుడు రైతన్నల పాలిట రిక్త హస్తంగా మారిందని విమర్శించారు.ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి నాయకులు జాగిరపు మోహన్. రెడ్డి,ఏలేటి రమేష్ రెడ్డి, లింబారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బుసాపూర్ గంగారెడ్డి,వెల్కటూర్ గంగారెడ్డి, మిట్టపల్లి మహిపాల్,తదితరులు, పాల్గొన్నారు.

### గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రాలను

# సద్వినియోగం చేసుకోవాలి

### 20వ వార్డు కౌన్సిలర్ బొల్లెద్దు విజయకుమారి

**మధిర, మార్చి 25 (నినాదం):**

గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని 20వ వార్డు కౌన్సిలర్ బొల్లెద్దు విజయ కుమారి కోరారు. బుధవారం 11వ వార్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి సమావేశం నిర్వహించారు. సూపర్వైజర్ జ్యోతి కుమారి అధ్యక్షులుగా జరిగిన ఈ సమావేశంలో కౌన్సిలర్ బొల్లెద్దు విజయ్ కుమారి మాట్లాడుతూ రెండు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని ఆమె సూచించారు. అంతేకాకుండా తల్లులు పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కుమారి, విజయ కుమారి, ఆర్పీ మాధవి, ఆశ వర్కర్ విజయలక్ష్మి గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.



# ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలి

### గ్యాస్, పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరతను సృష్టించకుండా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి

### మణుగూరులో అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాలు డిమాండ్



**మణుగూరు మార్చి 25 (నినాదం):**

ఇరాన్ పై, అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న అక్రమ యుద్ధాన్ని నిలుపుదల చేయాలని. యుద్ధం కారణంతో గ్యాస్, పెట్రోలు డీజిల్ కృత్రిమ కొరతను సృష్టించి,అధిగ ధరలకు అమ్మకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ ఆయిల్ నిక్షేపాలపై ఆధిపత్యం కోసం అమెరికా ప్రపంచ దేశాలపై దాడులు యుద్ధాలు చేస్తూ ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తుందని వారు ఆరోపించారు. ఆయా దేశాల సర్వభౌమ అధికారాన్ని ధిక్కరిస్తూ అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించి, ప్రపంచ పోలీసుగా వివరిస్తుందని వారు ఆరోపించారు. జీవ రసాయనాలు ఉన్నాయని పేరుతో ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ను ఉరితీసి చంపించడం జరిగిందని వారు అన్నారు. అదేవిధంగా వెనుజుల అధ్యక్షుడిని భార్య సమేతంగా బంధించి అమెరికా జైల్లో పెట్టిందని ఆరోపించారు. ఇప్పుడు ఏకపక్షంగా అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ పై యుద్ధం చేస్తూ ఆ దేశ అధ్యక్షుడిని అతని కుటుంబాన్ని చంపి, ఆ దేశ పసిపిల్లలను ప్రాణాలు తీసి యుద్ధాన్ని కొనసాగిస్తూ తీవ్ర నష్టాన్ని చేకూర్చుందని వారు ఆరోపించారు. యుద్ధం వలన ఆ దేశ ప్రజలే కాకుండా ప్రపంచ దేశాల ప్రజలు కూడా నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ పెట్రోల్ ,డీజిల్ ధరలు పెరిగి నిత్యవసర సరుకులు ధరలు మీద పడటంతో దేశ ప్రజలు కూడా ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నట్లు వారు ఆరోపించారు. ఆధిపత్యం కోసం చేస్తున్న యుద్ధాలను వ్యతిరేకించాల్సిన బాధ్యత భారత ప్రజలపై ఉందని వారి సందర్భంగా పేర్కొన్నారు. యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 29న ప్రెస్ మీట్ నిర్వహించాలని, ఏప్రిల్ 4న రౌండ్ టేబుల్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించాలని సమావేశం నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు. యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీలో ప్రజలు అధ్యక్ష సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో మధుసూదన్ రెడ్డి (సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా) నవీన్, వెంకటేశ్వర్లు (కాంగ్రెస్) ఏ చంద్రారెడ్డి (సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ) పొన్నం బిక్షపతి (బిజెపి) గడ్డం వెంకటేశ్వర్లు (సిపిఐ) పూర్ణచందర్రావు (టిడిపి) మోహన్ రావు (ఎం సి పి ఐ) ఎస్డి నాజర్ పాషా (ఐఎఫ్టియు) మల్లెల రామయ్య (పీ యు సి ఐ) ఆదిలక్ష్మి (పి ఓ డబ్ల్యు) జగ్గన్న (రైతు కూలి సంఘం) ఎండి రఫీ (ముస్లిం మిలత్ కమిటీ) మహిళా సంఘం నాయకులు ప్రమీల, లక్ష్మీ, రాధా తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానానికి యువత ముందుకు రావాలి

### కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, భద్రాచలం ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య..

### యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి25(నినాదం)**

రక్తదానం చేయడానికి యువత పెద్ద సంఖ్యలో ముందుకు రావాలని కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, భద్రాచలం ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్య పిలుపునిచ్చారు. తద్వారా ప్రమాదంలో ఉన్న వారికి సకాలంలో రక్తం అంది ప్రాణాలు దక్కుతాయని చెప్పారు. యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జె. బాలు ఆధ్వర్యంలో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోగల కొత్తగూడెం ఏరియా హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని డీఎస్పీ ఆదినారాయణ, భద్రాచలం ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య ప్రారంభించి మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజ హితానికి పాటుపడాలని సూచించారు. రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాలను కాపాడవచ్చునని, ప్రతీ ఒక్క వ్యక్తి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునన్నారు. క్లబ్ వ్యవస్థాపకులు జె.బాలు మాట్లాడుతూ ప్రతీ ఇంటి నుండి ఒక్క రక్తదాత ఉండేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఎప్పుడు ఎవరికి ఏ గ్రూపు రక్తం అవసరం వచ్చినా తమను సంప్రదించవచ్చునని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం దొరకకుండా ఎవరూ చనిపోకూడదనేది తమ క్లబ్ ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. కేవలం అవసరమైన సమయంలో రక్త దాతల నుండి రక్తం అడగడమే కాకుండా స్వయంగా ప్రతి ఒక్కరు రక్తదాతలు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వాస్పత్రుల్లో రక్తదానం చేయాలని, తద్వారా ఆస్పత్రుల్లో ఆయా గ్రూపుల రక్తం నిల్వలు ఉండి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడుతాయని అన్నారు. ఇప్పటివరకు తమ క్లబ్ ద్వారా 46,500 మంది బాధితులకు రక్తదానం చేసినట్లు తెలిపారు. వాహనదారులు రక్షణ చర్యలు పాటించడం ద్వారా ప్రమాదాలు జరిగిన సందర్భంలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చునని, వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. దాతలు చేసే రక్తదానం ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఈ శిబిరంలో 37 మంది రక్తదానం చేసినట్లు బాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, వీరునాయక్, భరత్, రాజేష్, జుబ్బు, జయశ్రీ, కమలారాణి తదితరులు పాల్గొన్నారు.





# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

గురువారం 26 మార్చి 2026


# అర్హులైన వ్యక్తులను ఓటరుగా నమోదు చేయాలి

**సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**



**మిర్యాలగూడ మార్చి 25 (నినాదం ):** అర్హులైనఅయినా వ్యక్తులను ఓటరుగా గా నమోదు చేయాలి మిర్యాలగూడ ఓటర్ నమోదు అధికారి సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆదేశించారు. బుధవారం రైతు వేదికలో మిర్యాలగూడ మండలం, మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్ల నమోదు మార్పులు, చేర్పులు, ప్రత్యేక సమగ్ర సర్వే (ూ×=) తదితర విషయాలపై ఈరోజు బూత్ లెవెల్ ఆఫీసర్స్, బూత్ లెవెల్ సూపర్వైజర్స్ కు శిక్షణ కార్యక్రమం కు హాజరై ఓటర్ నమోదు అధికారి తహశీల్దార్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని అధికరణ 324, 325, 326 ప్రకారము ఎన్నికల సంఘ నియమావళిని అనుసరించి ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే ఆధారంగా ప్రతి ఓటర్ యొక్క పూర్తి వివరాలను నమోదు చేయాలని 1987కు ముందు ఓటరుగా నమోదు అయినటువంటి వ్యక్తులకు ఎటువంటి డాక్యుమెంట్స్ అవసరం లేదని 1987 నుండి 2004 మధ్యలో ఓటర్గా నమోదు కావాలి అన్నప్పుడు తల్లి లేదా తండ్రి యొక్క ఏదేని ఆధార పత్రాన్ని జతపరచాలని 2004 తర్వాత ఓటరుగా నమోదు అయిన వారు తల్లి మరియు తండ్రి యొక్క ఆధార పత్రాలను జత చేయాలని ఈ విషయాలను తెలియజేయడం కోసం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి దీూ లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, ప్రతి దీూ మీ ప్రాంతంలో ఉన్న అన్ని విషయాలపై సమగ్రమైనటువంటి అవగాహన కలిగి ఉండి ఫామ్ 6,7,8 లకు సంబంధించిన ఓటర్ల నమోదు పై అవగాహన ఏర్పరచుకొని క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని, పరిపూర్ణ మైన ఓటర్ల జాబితాను నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నాయబ్ తహసీల్దార్ఆర్. ప్రవీణ్ కుమార్ జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య, అంబటి శ్రీను, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది రామకృష్ణ ,పవన్ సూపర్వైజర్లు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పాలమూరు జిల్లా రిలేషన్ షిప్ జిల్లా స్థాయి క్రికెట్ విజేత అల్లిపూర్



**అమరచింత, మార్చి 25, (నినాదం):** ఆత్మకూరు మండలం బాలకిస్టాపూర్ గ్రామంలో లో గత మూడు రోజులుగా జరిగిన తుర్క కాశ ఉమ్మడి జిల్లా రిలేషన్షిప్ క్రికెట్ పోటీల్లో మొదటి బహుమతిని అల్లిపురం టీం గెలుచుకుంది. ఈ పోటీల్లో 18 జట్లు పాల్గొనగా బుధవారం ఉదయం అల్లిపురం బాలకిష్టాపూర్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. హోరా హోరీగా జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్ లో అల్లిపురం టీం విజేతగా నిలిచింది. ప్రథమ, ద్వితీయ విజేతలుగా రెండవ విజేతగా నిలిచిన అల్లిపురం బాలకృష్ణపూర్ క్రికెట్ జట్టు సభ్యులకు గ్రామ సర్పంచ్ సత్యన్న కాంగ్రెస్ మండల మైనార్టీ అధ్యక్షులు చోటా హుస్సేన్ మియా మహిళ సమాఖ్య అధ్యక్షురాలు స్రవంతి రూ,15,016, 8016 నగదు తో పాటు సీల్డ్ లను, గోల్డ్, సిల్వర్ మెడల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిరంజీవి సురేందర్ తో పాటు మొబైల్ కాజా మహమూద్ బడే హుస్సేన్ మియా రమేష్ నాయక్ తో పాటు పలువురు పాల్గొన్నారు. గత మూడు రోజులుగా జరిగిన ఈ పోటీలకు సహకరించిన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు నిర్వాహకులు మహమ్మద్, గఫూర్, జబ్బార్ హుస్సేన్ లు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏప్రిల్2 లోపు ఎస్సీ యువతీ యువకులు, వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రూ,4 కోట్ల 60 లక్షలతో 228 యూనిట్లు జిల్లాకు కేటాయింపు**



**పెద్దపల్లి రూరల్,మార్చి 25(నినాదం):** ఏప్రిల్ 2 లోపు ఎస్సీ యువతీ యువకులు,వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలని,జిల్లా కలెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ ఎస్సీ యువతీ, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు పథకాలను ఆమోదించిందని అన్నారు.2025-26 వార్షిక ప్రణాళికకు సంబంధించి 90 శాతం సబ్సిడీ 10 శాతం బ్యాంకు లోన్ తో లక్ష విలువ గల 100 టూ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు,70 శాతం సబ్సిడీ,30 శాతం బ్యాంకు లోన్ తో 3 లక్షల విలువ గల 71త్రీ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు రూ,7 లక్షల విలువ గల 15 సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్ సెట్ లు,పశు సంవర్ధక పథకాలు,మీల్చ్ అనిమల్స్,పట్టు పరిశ్రమ,సెరికల్చర్, ఉద్యనవన పథకాలు కూరగాయల పెంపకం పథకాలను పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 50 సం,రాల వయసు,వ్యవసాయ పథకాలకు 21 నుంచి 60 సం,రాల వయసు ఉండాలని,అభ్యర్థులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం,ఆధాయ ధృవీకరణ పత్రం, గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి లక్ష 50 వేల రూపాయలు,పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల మించి ఉండకుండా ఉండాలని,శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ రవాణా రంగ పథకాలకు,పట్టాదారు పాసు పుస్తకం సోలార్ పంప్ సెట్ కోసం కనీసం రెండు ఎకరాల భూమి ఉండాలని దివ్యాంగ అభ్యర్థులు అయితే సదరం సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ తో అభ్యర్థులు తమ దరఖాస్తును నమోదు చేయాలని అన్నారు. నిరుద్యోగ ఎస్సి యువతీ యువకులు ఏప్రిల్ 2 లోగా తమ దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కిడ్నీల సమస్యతో బాధపడుతున్న లక్ష్మమ్మకు ఆర్థిక సాయం

**ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి**



**వలిగొండ, మార్చి 25 (నినాదం):** మండల కేంద్రానికి చెందిన తోట లక్ష్మమ్మ గత కొంత కాలంగా రెండు కిడ్నీల సమస్యతో తీవ్రంగా బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి లక్ష్మమ్మ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వైద్య ఖర్చులకు 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని లక్ష్మమ్మకు అందజేశారు.

# మండల కేంద్రంలో విజయవంతంగా మెగా హెల్త్ క్యాంపు



**చింతపల్లి, మార్చి 25(నినాదం) :** ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు విజయవంతంగా ముగిసింది. మెగా వైద్య క్యాంపును స్థానిక సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఎండి. రెహనా బేగం సిద్ధిక్ బాబా లు ప్రారంభించారు.ఈ క్యాంపులో నల్గొండ జనరల్ హాస్పిటల్కు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు పాల్గొని మండల ప్రజలకు వైద్య సేవలు అందించారు.జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, డెంటల్, గైనకాలజిస్ట్, కంటి వైద్యులు రోగులను పరీక్షించి అవసరమైన చికిత్సలు అందించారు. అలాగే రక్త పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. మెగా వైద్య క్యాంపును మండల ప్రజలు పెద్ద సంఖ్యలో వినియోగించుకున్నారని వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి తెలిపారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం

**రాష్ట్ర నల్లగొండ నారి ఐలయ్య**



**నల్లగొండ ప్రతినిధి మార్చి 25 (నినాదం):** వి బి జీ రాంజీ పథకాన్ని తీసుకురావడం ఆ కుట్రలో భాగమేనని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య మోడీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.బుధవారం నల్లగొండ మండలంలోని ముషంపల్లి గ్రామంలో జరుగుతున్నఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలను సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు పోరాడి సాధించుకున్న పనైనా చూపండి తిండి అయినా పెట్టండి అనే నినాదంతో వ్యవసాయ కార్మిక సంఘం ఇతర వామపక్ష సంఘాలు పోరాటాలు జరిపిన ఫలితంగా 2005లో వామపక్షా మద్దతుతో ఉపాధి హామీ సర్తాన్ని సాధిస్తే 2014 నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీకి రోజురోజు బడ్జెట్లో కోతలు విధిస్తూ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేటటువంటి చర్యలకు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పూనుకుందని ఈ దేశంలోని కోట్లాదిమంది ఉపాధి కార్మికుల బ్రతుకులను అపహాస్యం చేసేటటువంటి చర్యలను కేంద్ర ప్రభుత్వం తీసుకున్నదని ఉపాధి హామీ పనిచేస్తే అనేక రకాలైన ఆంక్షలు కూలీలపై పెడుతూ పోద్దస్తమానం పనిచేస్తే 100 నుండి 150 రూపాయలకు కూడా కూలి గిట్టుబాటు కావడం లేదని ఇలాగైతే కుటుంబాల్లోనే తమ పిల్లలకు చదువులు వైద్యం ఇతర అనేక సౌకర్యాలకు చాలీచాలని వేతనాలు సరిపోతాయా అని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ కోట్లాదిమంది ప్రజలకు పని కల్పించే చట్టాలను తుంగలో తొక్కి భూమిలేని పేదలు జీవించాలంటే రోజురోజు దినదిన గండంగా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్య క్రమములో మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ ఉపాధి కార్మికుల గ్రామ అధ్యక్షులు ఇరుగు నరసమ్మ ఉపాధ్యక్షురాలు వంటేద్దు రాణి కార్యదర్శి బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సహాయ కార్యదర్శి బక్కతట్ల సంధ్య ప్రచార కార్యదర్శి భారీ లింగయ్య కోశాధికారి నామా రేణుక గ్రామ నాయకులు రావుల కోమలి జిల్లా లింగమ్మ బైరెడ్డి నాగమణి మలిరెడ్డి లక్ష్మమ్మ తోకల మంగమ్మ వట్టి పెద్దిరెడ్డి కారింగు అనిత నకిరేకంటి రాధిక నోముల భవాని తదితరులు పాల్గొన్నారు

# పైళ్ల మల్లారెడ్డి సహకారంతో వీధిలైట్లు అందజేత



**వలిగొండ, మార్చి 25 (నినాదం):** మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన ఎన్నారై డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి సాధన (యూఎస్ఏ) సౌజన్యంతో గ్రామ అభివృద్ధిలో భాగంగా అడిగిన వెంటనే 2 లక్షల రూపాయల సొంత నిధులతో గ్రామంలో వీధి స్తంభాలకు 150 ఎల్ఈడి లైట్లును గ్రామ పంచాయతీకి అందజేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి కి గ్రామపంచాయతీ, గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దేవరకొండలో బీజేపీ మండల రాజకీయ శిక్షణ తరగతులపై సన్నాహక సమావేశం



**చింతపల్లి, మార్చి 25(నినాదం):** ఈనెల 28, 29 తేదీలలో దేవరకొండలో నిర్వహించనున్న బీజేపీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల నేపథ్యంలో మండల కేంద్రంలో సన్నాహక సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షులు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు చేనమోని రాములు, ప్రశిక్షణ అభియాన్ మండల ఇంచార్జీ శివర్ల రమేష్, లు మాట్లాడుతూ, దేవరకొండలో జరగబోయే శిక్షణ తరగతులకు మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ నైతిక సిద్ధాంతాలు, అత్యోదయ భావన, ఏకాత్మ మానవతావాదం, అలాగే గత 12 సంవత్సరాల అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశిక్షణ అభియాన్ మండల సహ ఇంచార్జీ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్, బొడ్డు మహేష్, ఎర్ర వెంకటయ్య, సోమరాజు ప్రదీప్, గజ్జ అభినవ్, తాళ్ళపల్లి చంద్రశేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించాలి:

**సర్పంచ్ కుంచం ఇందిర నరసయ్య**

**కోదాడ,మార్చి ,25(నినాదం):** మునగాల మండల పరిధిలోని నర్సింహులు గూడెం గ్రామంలో సర్పంచ్ కుంచం ఇందిర నరసయ్య సహకారంతో వినూత్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ కుంచం ఇందిర నరసయ్య ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు అనంతరం గ్రామంలో సుమారు ఐదు వందలమంది ప్రజలు ఆరోగ్య సేవలు వినియోగించుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ గుండె వైద్యులు డా.వరప్రసాద్ న్యూరో పిజిషియన్ డా.రిజ్వాన్ గ్యాస్ట్రో వైద్యులు డా.ఉదయ్ దీంతో వైద్యులు డా.ప్రవళిక మేనేజ్మెంట్ నల్లగట్టు నగేష్,ఉప సర్పంచ్ సీతారాములు మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, కొండారెడ్డి, సిపిఎం నాయకులు సోమపంగు నర్సయ్య, మారం వెంకటరెడ్డి సోమపంగు గణేష్ డివైఎఫ్ఐ నాయకులు సత్యనారాయణ ఖాశీంఆలీ మధార్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.



# ఆస్తి పన్ను చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలి

**మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్**







**మిర్యాలగూడ, మార్చి 25(నినాదం ):** మిర్యాలగూడలో ఆస్తి పన్ను వసూళ్లపై కఠిన చర్యలు పట్టణ అభివృద్ధికి పన్నులే ఆధారం మిర్యాలగూడ పట్టణంలో ఆస్తి పన్ను వసూళ్లను వేగవంతం చేయడానికి మున్సిపల్ కఠిన చర్యలు చేపడుతున్నామని మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆస్తిపన్ను వసూళ్లలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో అద్దె చెల్లించని షాపులను సీలు వేసినట్టు ఆయన తెలిపారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అన్ని వార్డుల్లో ఇంటింటి తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. పలుమార్లు నోటీసులు జారీ చేసిన ఇంకా పన్నులు చెల్లించని డిఫాల్టర్లపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. బకాయిలు వెంటనే చెల్లించని పక్షంలో జరిమానాలు, చట్టపర చర్యలు తప్పవన్నారు.పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధి పూర్తిగా ఆస్తి పన్నులపై ఆధారపడి ఉంటాయన్నారు. అందువల్ల ప్రతి పౌరుడు తన బాధ్యతగా పన్నులు సమయానికి చెల్లించడం అత్యంత అవసరమన్నారు.పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులు, సిబ్బందికి సహకరించి తమ ఆస్తి పన్నులను వెంటనే చెల్లించి అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడాలని కోరారు. కార్యక్రమం లో మేనేజర్, రెవెన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, తదితరులు ఉన్నారు

# కుర్మపల్లిలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

**చింతపల్లి, మార్చి25 (నినాదం):** మండలంలోని కుర్మపల్లి గ్రామంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి సిపిఎం మండల కార్యదర్శి ఉడుగుంట్ల రాములు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీరబ్రహ్మం, వెంకటయ్య ,నరసింహ, నారయ్య, లక్ష్మమ్మ, అర్చన , శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



# కాపుగల్లులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం'



**కోదాడ,మార్చి 25(నినాదం):**
కోదాడ మండలం కాపుగల్లులోనీ ఓ ఇంట్లో బుధవారం అగ్నిప్రమాదం సంభవించింది. కొండా వీరబాబు ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అలుముకున్నాయని బాధితుడు తెలిపారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదు. అయితే, ఇంట్లోని విలువైన సామాగ్రి పూర్తిగా దగ్ధమైందని పేర్కొన్నాడు. స్థానికులు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. సుమారు రూ. లక్ష వరకు నష్టం వాటిలిందని బాధితుడి ఆవేదన వ్యక్తం చేశారు.

# అక్రమ పట్టా మార్పిడి

**ముగ్గురిపై క్రిమినల్ కేసులు**

**కోదాడ,మార్చి 25(నినాదం):** అనంతగిరి మండలం వాయిల సింగవరం రెవెన్యూ గ్రామ శివారులోని సర్వే నెం. 8/3/1లో విస్తీర్ణం ఏ.4-34 గుంటల భూమికి సంబంధించి అక్రమ పట్టా మార్పిడి జరిగినట్లు వెల్లడైంది.2013-14 సంవత్సరంలో కీ.శే. శ్రీమతి బుర్ర మట్టమ్మ (భర్త: చిన్న లింగయ్య) పేరుతో పాత పట్టేదారు పాసుపుస్తకం, అనంతరం 2018లో ఈ-పట్టాదారు పాసుపుస్తకం అక్రమంగా పొందినట్లు విచారణలో తేలింది. తదనంతరం ఆ భూమిని వారసులైన బుర్ర సైదులు, బుర్ర లింగరాజు, బుర్ర వెంకటేశ్వర్లు పేర్లపై 10.07.2025న సౌతి ద్వారా పట్టా మార్పిడి చేసుకున్నట్లు గుర్తించారు.విచారణలో భాగంగా, సంబంధిత అధికారులు తెలియకుండా దురుద్దేశంతో ఈ మార్పిడి చేపట్టినట్లు, అలాగే అప్పటి గ్రామ రెవెన్యూఅధికారులతో కుమ్మక్కై అధిక విస్తీర్ణం నమోదు చేసుకున్నట్లు వెల్లడైంది. అదేవిధంగా ప్రభుత్వాన్ని మోసం చేసి రైతు బంధు, రైతు భరోసా లబ్ధులు పొందినట్లు గుర్తించారు.ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ చర్యలు ప్రారంభించబడినట్లు అధికారులు తెలిపారు

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం
26 మార్చి
2026


# ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలి

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో పేరు నమోదు చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, మార్చి 25 (నినాదం) :** ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఒకరు జాబితాలో పేర్లు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఏప్రిల్ మాసంలో ప్రారంభం కానున్న ఎస్.ఐ.ఆర్ ఓటరు జాబితాలో ఓటుహక్కు అర్హత ఉన్న ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వనపర్తి జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్.ఐ.ఆర్ పై అవగాహన కల్పించారు. ఏప్రిల్ మాసంలో ఏదో ఒక తేది నుండి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఇందులో భాగంగా వనపర్తి జిల్లాలో నూతన ఓటరు జాబితా రూపొందించడం జరుగుతుంద న్నారు. ఓటరు జాబితాలో తన పేరు నమోదు కు ప్రతి ఓటరు అనేక్జరు 3 ఫారం పూరించి ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. నూతన ఓటరు జాబితా ప్రక్రియలో అర్హత ఉన్న ప్రతి భారతీయ పౌరునికి ఓటరు జాబితాలో పేరు నమోదుకు, ఎలాంటి పొరపాట్లు కాకుండా ఉండేందుకు బూత్ లెవెల్ ఆఫీసర్లతో పాటు రాజకీయ పార్టీల తరపున బూత్ లెవెల్ ఏజెంటు ఆవశ్యకత చాలా ఉంటుందని తెలియజేశారు. ప్రతి రాజకీయ పార్టీ నుండి ప్రతి బూత్ కు ఒక బూత్ లెవెల్ ఏజెంటును నియమించి వారి జాబితా మాకు సమర్పిస్తే వారికి గుర్తింపు కార్డు జారీ చేయడం జరుగుతుందని వివరించారు. ఎస్. ఐ.ఆర్ నిబంధనలు వివరిస్తూ ఓటరు 1987 కంటే ముందు భారత దేశంలో పుట్టి ఉంటే అందుకు సంబంధించిన పుట్టిన తేదీ లేదా పుట్టిన స్థలం ఆధారం (గుర్తింపు కార్డు) సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. 1987 నుండి 2004 మధ్య కాలంలో భారత దేశంలో పుట్టి ఉంటే తన పుట్టిన తేదీ లేదా పుట్టిన స్థలం ఆధారంతో పాటు తన లేదా తండ్రి పుట్టిన తేదీ లేదా పుట్టిన స్థలం ఆధారం సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. (ఎవరో ఒకరు భారత దేశంలో పుట్టి ఉండాలి, మరొకరు అక్రమ వలసదారు అయి ఉండరాదు) 2004 తర్వాత భారత దేశంలో పుట్టి ఉంటే తన పుట్టిన తేదీ లేదా పుట్టిన స్థలం ఆధారంతో పాటు తన తల్లితండ్రుల పుట్టిన తేదీ లేదా పుట్టిన స్థలం ఆధారం సమర్పించాల్సి ఉంటుందని, పుట్టిన తేదీ లేదా పుట్టిన స్థలం ఆధారం కొరకు ఎన్నికల సంఘం 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక గుర్తింపు కార్డును సమర్పించేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉద్యోగి గుర్తింపు కార్డు, పెన్షన్ కార్డు, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఏదేని గుర్తింపు కార్డు, మున్సిపాలిటీ, బ్యాంక్, పోస్ట్ ఆఫీస్, ఎల్.ఐ.సి, జనన ధృవీకరణ పత్రం, పాస్పోర్ట్, స్థానిక ధృవీకరణ, కుల ధృవీకరణ పత్రం తదితర ఏదో ఒక గుర్తింపు కార్డును సమర్పించేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఉన్న ఓటరు జాబితాను పూర్తిగా జీరో చేసి మొదటి నుంచి కొత్త ఓటరు జాబితా రూపొందించడం జరుగుతుందని తెలియజేశారు. అందువల్ల ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకమైన ఎస్.ఐ.ఆర్ నూతన ఓటరు జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు ప్రజలు తమ వంతు సహకారం అందించాల్సి ఉంటుందని కోరారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, బిజెపి నుండి శ్రీనివాస్ గౌడ్, కుమారస్వామి, పెద్దిరాజు, టిడిపి నుంచి కొత్త గొల్ల శంకర్ కాంగ్రెస్ నుంచి వెనాచారి తదితరులు పాల్గొన్నారు

# చిన్నారిపై జరిగిన లైంగిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**నిందితులపై కఠిన చర్యలు తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలి**

**టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు యంఏ. ఖాదర్ పాష డిమాండ్**



**వనపర్తి ప్రతినిధి, మార్చి 25 (నినాదం) :** వనపర్తి కేంద్రంలో ఓ ప్రైవేటు పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న చిన్నారిపై జరిగిన లైంగిక దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితులపై కఠిన చర్యలు తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు యంఏ.ఖాదర్ షాష డిమాండ్ చేశారు. అభం శుభం తెలియని పదేళ్ల చిన్నారిపై జరిగిన లైంగిక దాడి ఘటన సమాజాన్నే దిగ్భ్రాంతికి గురి చేసిందని, విద్యాలయాలు విజ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా ఉండాలి కానీ నేడు కామాంధుల ఆగడాలకు చిన్నారి బలికావడం అత్యంత దారుణమని అన్నారు. ఈ హేయమైన ఘటనను తెలంగాణ జన సమితి పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ?బాధిత చిన్నారికి సత్వర న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని అన్నారు. ?నిందితుడిపై తక్షణమే పోక్సో చట్టం కింద అత్యంత కఠినమైన సెక్షన్లతో కేసు నమోదు చేయాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి నిందితుడికి ఉరిశిక్ష లేదా కఠిన కారాగార శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 4వ తరగతి విద్యార్థినికి కనీస రక్షణ కల్పించడంలో విఫలమైన ప్రైవేటు పాఠశాల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని, నిర్లక్ష్యం వహించిన యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, బాధితురాలికి మెరుగైన ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.40 లక్షలు ఎక్స్‌గ్రేషియా తక్షణమే ప్రకటించాలని, జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మహిళల భద్రత కమిటీల పనితీరును విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి పాఠశాలలో షీ టీమ్స్ నిఘ పెంచాలని కోరారు. ఈ అమానుష ఘటనపై జిల్లా యంత్రాంగం నిష్పక్షపాతంగా కఠినంగా వ్యవహరించాలని, బాధితురాలికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు తెలంగాణ జన సమితి పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని ఆయన కోరారు

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**





**వనపర్తి ప్రతినిధి, మార్చి 25 (నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగది, ఆహార పదార్థాల నిల్వ గదిని పరిశీలించి స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. మెస్ కమిటీ విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ పాఠశాలకు సరుకులు వచ్చిన ప్రతిసారీ రిజిస్టర్లలో మెస్ కమిటీ విద్యార్థులు సంతకం చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే ఆహార పదార్థాల గడువు తేదీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. అనంతరం ఎస్ఎస్సీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి బాగా సిద్ధమై పరీక్షలను మంచిగా రాయాలని ప్రోత్సహించారు. మంచి మార్కులు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పీఎం శ్రీ పథకం కింద పాఠశాలలో చేపట్టిన పనులపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ పాఠశాలకు అవసరమైన అంశాలపై వెంటనే ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు.

**-అంగన్వాడీ భవనాల పరిశీలన**

పెబ్బేరు మండల కేంద్రంలోని హరిజనవాడ, చెలిమిల్లలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఏబీడీ లిక్కర్ సంస్థ ఆధ్వర్యంలో పునరుద్ధరించిన అంగన్‌వాడీ భవనాలను కలెక్టర్ సందర్శించారు. శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాల పరిధిలో 10 అంగన్వాడి సెంటర్లను రూ.35 లక్షల వ్యయంతో సీ ఎస్ ఆర్ కింద పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు. ఈ భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పోషకాహార లోపంతో ఉన్న పిల్లలు ఎవరూ లేకుండా చూడాలని, అవసరమైన పిల్లలను ఎన్ఆర్సి కు పంపించి సాధారణ స్థితికి తీసుకురావాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు.

**ఖేలో ఇండియా క్రీడ మైదానాన్ని పరిశీలించిన కలెక్టర్**

పెబ్బేరు ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఖేలో ఇండియా ఫుట్‌బాల్ మైదానాన్ని కలెక్టర్ పరిశీలించారు. మైదానంలో కలెక్టర్ రూ.10 లక్షల తన సొంత నిధులతో కొత్తగా ఏర్పాటు చేయించిన హైమాస్ట్ లైట్లను తనిఖీ చేశారు. త్వరలోనే వీటి ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని క్రీడాధికారికి ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి, డివైఎస్ఓ సుధీర్ రెడ్డి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జి సి డి ఓ శుభ లక్ష్మి, పెబ్బేరు తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఏ బీ డి సంస్థ సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# మిషన్ భగీరథ నీటిని జాగ్రత్తగా వాడుకోవాలి

**సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి, మార్చి 25 (నినాదం) :** రాబోయే రెండు నెలలు ఎండలు తీవ్రంగా ఉన్నాయని, గ్రామస్తులు మిషన్ భగీరథ నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ కోరారు. బుధవారం పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామంలోని 10,11 వార్డులను ఆయన సందర్శించారు. మిషన్ భగీరథ పైప్ లైన్ కు చెర్రాలు తీసిన, వాచర్ తీసేసిన, తోటలకు నీళ్లు పట్టిన నోటీస్ ఇచ్చి గృహానికి పవర్ కట్ చేయడం జరుగుతుందని చెప్పారు. నీళ్లను జాగ్రత్తగా వాడుకొని, మిగతా వారికి కూడా నీళ్లు వచ్చే విధంగా గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముప్పూరి గణేష్ కుమార్. పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, వార్డు సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, సునీత శ్రీనివాస్, ఊదరి శాంతమ్మ మొగులయ్య, గ్రామస్తులు పోతుల రాంరెడ్డి, రాములు, కావలి ఉషన్న, బోయిని కృష్ణ, ఆనంద్ రెడ్డి, బోయిని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు



# విత్తన బంతులతో అడవుల పెంపు

**: ఎఫ్బిఓ సందీప్ రెడ్డి**



**మహాదేవపూర్ మార్చి 25, (నినాదం):** విత్తన బంతులతో అడవులను పెంపొందించవచ్చని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఎఫ్బిఓ సందీప్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమంలో భాగంగా హరిత టీచర్లు వసుదప్రియ, మడక మధు, లీలారాణి ఆధ్వర్యంలో విత్తన బంతులు విద్యార్థులతో తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో హాజరై ఎఫ్బిఓ మాట్లాడుతూ విత్తన బంతులువేయటం వల్ల అడవులు భారీగా పెంపొందించవచ్చని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ విత్తన బంతులను రోడ్ల పక్కన చెరువుగట్లపై చల్లడం ద్వారా నేలకోతను అడ్డుకోవచ్చని జీవవైవిద్యాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఎఫ్ఎస్ అధికారి చంద్ర సింగాల్, ఎఫ్ ఆర్ ఓ రవి, ఉపాధ్యాయులు సరిత, సుధారాణి, సరితా దేవి, ఓలీ పాషా, వీరేశం, సమ్మయ్య, రజిత, షాహిదా బేగం, ప్రసూన, దీపిక, పూర్ణిమ, ఆంజనేయులు, అజ్మత్ పాషా, డిప్యూటీ రేంజ్ అధికారి రాజేశ్వరరావు, బీట్ ఆఫీసర్ సదానందం తో పాటు పలువురు పాల్గొన్నారు.




# శ్రీరామనవమి సందర్భంగా లోకల్ కబడ్డీ పోటీలో సుగూరు జట్టు ఘన విజయం



**పెబ్బేరు మర్చి 25 (నినాదం):** పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఆల్ ఫ్రెండ్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన లోకల్ కబడ్డీ పోటీలు ఘనంగా ముగిశాయి. గ్రామస్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను ఆసక్తిగా వీక్షించారు. ఫైనల్ పోరులో కానాయిపల్లి, సుగూరు, జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో సుగూరు జట్టు అద్భుత ప్రదర్శనతో కానాయిపల్లిపై విజయం సాధించి విజేతగా నిలిచింది. విజేత సుగూరు జట్టుకు మొదటి బహుమతిగా రూ.లు 8,000 నగదు, షీల్డ్ అందజేయగా, రన్నరప్ కానాయిపల్లి జట్టుకు రూ.లు 5,000 నగదు, షీల్డ్ ప్రదానం చేశారు. గ్రామ పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో బహుమతుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులను గ్రామస్థులు అభినందించారు. పోటీలు గ్రామంలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# భూసమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రెవెన్యూ డివిజన్ పరిధిలోని భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, అటవీ, సర్వే శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ వివాదాలకు సంబంధించిన అన్ని రికార్డులు, పొజిషన్ సమగ్రంగా పరిశీలించి నివేదికలను అందచేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. దీర్ఘకాలంగా ఉన్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారించా లని అన్నారు. రెవెన్యూ అటవీ శాఖలకు సంబంధించిన భూ వివాదాల విషయంలో సంయుక్త సర్వేలు నిర్వహించడం ద్వారా హద్దులను నిర్ణయిం చాలని కలెక్టర్ స్పష్టంచేశారు. భూ సరిహద్దుల విషయంలో తలెత్తుతున్న సమస్యలను సమన్వయంతో పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు పనిచేయాలని సూచించారు. అలాగే, భూ సమస్యల పరిష్కార ప్రక్రియలో పారదర్శకత పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, భూపాలపల్లి, గన్ పూర్, గోరి.కొత్తపల్లి, రేగొండ, చిట్యాల, టేకుమాట్ల, మొగుళ్ల పల్లి మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో డబ్బాల తొలగింపునకు శ్రీకారం చుట్టిన మున్సిపల్ పాలకమండలి





**అమరచింత, మార్చి 25, (నినాదం):** ఆత్మకూరు మున్సిపాలిటీలోని ఖానాపురం ఒకటో వార్డు ప్రధాన రహదారి వెంట వెలసిన అక్రమ డబ్బాల తొలగింపునకు బుధవారం మున్సిపల్ కమిషనర్ చికెనే శశిధర్ పాలకమండలితో కలిసి బుధవారం శ్రీకారం చుట్టారు. మున్సిఫ్ కోర్టుకు వెళ్లే రోడ్డు నుండి పెట్రోల్ బంక్ వరకు వెలసిన డబ్బాలను తొలగించేందుకు చైర్పర్సన్ నాగమణి, వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు కౌన్సిలర్లు పోలీసుల సహాయంతో తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డబ్బాల యజమానులతో కమిషనర్ మాట్లాడుతూ ఏడు రోజుల క్రితం నోటీసులు జారీ చేసిన స్పందన లేదని అందుకే తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. యజమానులు స్వచ్ఛందంగా డబ్బాలు తొలగించుకోవాలని లేదంటే యంత్రాంగమే తొలగింపు కార్యక్రమాలు చేపడుతుందని కమిషనర్ హెచ్చరించారు. యజమానులకు మరో రెండు రోజుల సమయం ఇచ్చారు. గడువులోగా డబ్బాలు స్వచ్ఛందంగా తొలగించాలని లేనిపక్షంలో డబ్బాలు తొలగించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. అక్కడక్కడ ఖాళీగా ఉన్న డబ్బాలను జెసిబి సాయంతో తొలగించి మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. స్వచ్ఛందంగా డబ్బాను తొలగిస్తామని ముందుకు వచ్చిన యజమానిని సన్మానించిన కమిషనర్ డబ్బాల తొలగింపు కార్యక్రమంలో ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. గత ఆరు సంవత్సరాల క్రితం డబ్బా వేసుకుని జీవనం కొనసాగిస్తున్న మాకం కృష్ణ బాలమణి కూల్ డ్రింక్ వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. బుధవారం మున్సిపల్ అధికారులు పాలకమండలి సభ్యులు డబ్బాలు తొలగించాలని మాకం కృష్ణతో చెప్పగా స్వచ్ఛందంగా డబ్బాను తొలగిస్తామని చెప్పడం విశేషం. కమిషనర్ శశిధర్ చైర్ పర్సన్ నాగమణి వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు కౌన్సిలర్లు మాకం కృష్ణ బాలమణి దంపతులను శాలువా పూలమాలలతో సన్మానించి అభినందించారు.



# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, తెలంగాణ

26 మార్చి 2026


## నిరుపేద వితంతువులకు భరోసాను కల్పించండి

### బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జెకె సాయిగౌడ్

### ఎంఆర్ఓకు 26 మంది దరఖాస్తుల అందజేత



**మల్కాజిగిరి, మార్చి 25 (నినాదం):** కుటుంబ యజమానిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద వితంతువులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ను వర్తింపచేసే విధంగా చర్యలు తీసుకొని భరోసాను కల్పించాలని బిఆర్ఎస్ నాయకులు జె కె సాయి గౌడ్ అన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో భర్త ను కోల్పోయిన మహిళలకు ఎన్.ఎఫ్.బి.ఎస్ స్కీమ్ అప్లికేషన్స్ ను మల్కాజిగిరి తహసీల్దార్ సీతారాం కు 26 మంది బాధితుల దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పథకం ద్వారా మంజూరయ్యే ఆర్థిక సాయం బాధిత కుటుంబాలకు తక్షణ ఆసరాగా నిలుస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని, ఈ దరఖాస్తులను త్వరగా పరిశీలించి నిధులు మంజూరు చేయించి నిరుపేదలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో శంకర్రావు, రాజేష్ గౌడ్, నవీన్, రామ్ రాజ్, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పెన్షన్ పెంపుపై ప్రభుత్వానికి విన్నపం



**అల్వాల్, మార్చి 25( నినాదం):** 2023 సంవత్సరం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో దివ్యాంగులకు నెలకు రూ.6000 పెన్షన్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మాట విశ్వాసంతో దివ్యాంగులు నవంబర్ నెలలో ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించామని అన్నారు. డిసెంబర్ నెలనుండిఅమలుచేస్తామని చెప్పి ఇప్పటివరకుఅమలుకాలేదు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని ఆరోపించారు. దివ్యాంగులు ఎన్నిసార్లు రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు నిర్వహించిన, జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, తాసిల్దార్కార్యాలయాలు ముట్టడించి వినతి పత్రాలు ప్రభుత్వానికి ఇచ్చిన స్పందించడం పోవడం చాలా బాధాకరం తీవ్ర నిరాశ కలిగిస్తుంది, ఆసరా పింఛను పెంచుతాము లేక పెంచము అన్నమాట స్పష్టత ఇవ్వకపోవడం వల్ల ప్రభుత్వం మాటలకే పరిమితమైందని అర్థమవుతుంది, దివ్యాంగుల పట్ల సీఎం రేవంత్ రెడ్డికిచిత్తశుద్ధిలేదనిస్పష్టంగా అర్థమవుతుందన్నారు. 2016 పార్లమెంట్ ఆమోదించిన దివ్యాంగుల హక్కుల చట్టం అమలు విషయంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తుంది, దివ్యాంగులపై దాడులు జరుగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడుడి మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి సురేష్ కుమార్, ఉప కార్యదర్శి ఆర్.నరేందర్. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ డి. శంకర్ రెడ్డి, జి.సాయికుమార్ ఎం. దశరథ్, పాల్గొన్నారు.

## మణికొండ పాఠశాలలో ముగిసిన 'కర్సివ్ రైటింగ్' శిక్షణ



**రాజేంద్రనగర్, మార్చి 25 (నినాదం):** విద్యార్థుల్లో రాత నైపుణ్యాన్ని పెంపొందించేందుకు బిజీ బేస్ ట్రెజర్ ఐలాండ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మణికొండ మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించిన 'కర్సివ్ హ్యాండ్రైటింగ్' శిక్షణ కార్యక్రమం బుధవారంతో విజయవంతంగా ముగిసింది.

గత పదిహేను రోజులుగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, కర్సివ్ రైటింగ్‌లో మెలకువలను, అక్షరాల అమరికను సులువుగా ఎలా రాయాలో నిపుణులు వివరంగా బోధించారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల రాత శైలిలో గణనీయమైన మార్పు వచ్చిందని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

**నిర్వాహకులకు ఘన సత్కారం**

కార్యక్రమ ముగింపు సందర్భంగా, శిక్షణను సమర్థవంతంగా నిర్వహించిన సంగీత, సుధలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ్ నాయక్, మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు చేతిరాత కూడా ఎంతో ముఖ్యమని, ఇటువంటి కార్యక్రమాలు వారి భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోసీతారాం దాస్ , ఏర్పుల కుమార్ నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, గంగాధర్, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి తొలి సమావేశం



**అమీన్‌పూర్, మార్చి 25 (నినాదం):** మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం ఆధ్వర్యంలో మార్కెట్ సమస్యల పరిష్కారానికి తొలి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్‌లోని దుకాణదారులతో ప్రత్యక్షంగా చర్చించి, వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దుకాణదారులు తమ వ్యాపారాలను క్రమశిక్షణతో నిర్వహించుకోవాలని సూచించారు. కాలపరిమితి ముగిసిన అనుమతిపత్రాలను వెంటనే పునరుద్ధరించుకోవాలని తెలియజేశారు. మార్కెట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. మార్కెట్ యార్డ్‌లో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తెలియజేయాలని, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మార్కెట్ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.

# పెట్రోల్ కష్టాలు పడటం ఎందుకు.? ఆర్టీసీ బస్సులు అండగా ఉండగా..!

### టీజీఎస్ ఆర్టీసీ వీసీ, ఎండీ వై. నాగిరెడ్డి ఐపీఎస్ పిలుపు

### హైదరాబాద్ పరిధిలో మెట్రో ఏసి డీలక్స్ బస్ చార్జీలో 30 శాతం రాయితీ

**కుత్బుల్లాపూర్, మార్చి 25 (నినాదం) :** హైదరాబాద్ పరిధిలో మెట్రో ఏసీ, డీలక్స్ బస్సుల్లో 30% రాయితీ : టీజీఎస్ఆర్టీసీ వీసీ ఒ ఎండీ శ్రీ వై. నాగిరెడ్డి ఐపీఎస్. ప్రస్తుత యుద్ధ వాతావరణం నేపథ్యంలో తలెత్తిన ఇంధన కొరత దృష్ట్యా, నగర వాహనదారులకు ఊరటనిచ్చేలా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ( టి జి ఎస్ ఆర్ టి సి ) కీలక నిర్ణయం తీసుకున్నది. పెట్రోల్ బంకుల వద్ద గంటల తరబడి వేచి చూస్తున్న సామాన్యుడి కష్టాలను గమనించి, సుఖవంతమైన ప్రయాణాన్ని తక్కువ ధరకే అందించేందుకు తెలంగాణ ఆర్టీసీ సిద్ధమైంది. ఈ మేరకు హైదరాబాద్ పరిధిలోని మెట్రో ఏసీ, మెట్రో డీలక్స్ బస్సుల్లో టికెట్ ధరలపై 30 శాతం రాయితీని కల్పిస్తున్నట్లు సంస్థ విసి, ఎండి వై. నాగిరెడ్డి, ఐపీఎస్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన "పెట్రోల్ ఇబ్బందులు పడటం ఎందుకు దండగ.. ఆర్టీసీ బస్సులు మీకు అండగా ఉండగా..!" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విసి, ఎండి వై నాగిరెడ్డి నిర్ణయంలో ప్రధాన ప్రయోజనాలు.... వాటిలో ముఖ్యంగా



**"సమయం, ఇంధనం ఆదా ... క్యూ లైన్లకు స్వస్తి"**

పెట్రోల్ కోసం వాహనదారులు కిలోమీటర్ల మేర క్యూలైన్లలో నిలబడి విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని ఎండీ నాగిరెడ్డి సూచించారు. సొంత వాహనాల కోసం గంటల తరబడి వేచి చూసే బదులు, క్షేమంగా, వేగంగా గమ్యస్థానాలకు చేరడానికి ఆర్టీసీ బస్సులే మేలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి పేర్కొన్నారు.

**ఇంధన పొదుపు – దేశాభివృద్ధికి మలుపు"**

ఇంధన సంక్షోభం నెలకొన్న తరుణంలో ప్రతి చుక్క పెట్రోల్ ఎంతో విలువైనది. వ్యక్తిగత వాహనాలను పక్కన పెట్టి ప్రజా రవాణాను ఆశ్రయించడం ద్వారా ఇంధనాన్ని ఆదా చేయవచ్చని, ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో తోడ్పాటును అందిస్తుందని ఆయన తెలిపారు.

**"పర్యావరణానికి మేలు – కాలుష్య రహిత ప్రయాణం.**

రోడ్లపై వాహనాల రద్దీ తగ్గడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తీరడమే కాకుండా, కాలుష్యం కూడా తగ్గుతుంది. ముఖ్యంగా ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సుల్లో ప్రయాణించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆయన కోరారు.

**ఖర్చు తక్కువ సుఖవంత ప్రయాణం**

సాధారణంగా ఏసీ బస్సులు ఖరీదైన ప్రయాణం అనుకునే వారికి 30% రాయితీ ఒక గొప్ప అవకాశం. పెట్రోల్ ధరల సెగ నుంచి తప్పించుకుని, అతి తక్కువ ధరకే లగ్జరీ ప్రయాణాన్ని ఆస్వాదించవచ్చు. ఇది సామాన్యుడికి ఖర్చు తక్కువ సుఖవంత ప్రయాణం లభిస్తుందని ఆర్టీసీ ఎండీ వివరించారు. "బంకుల వద్ద బారులు తీరొద్దు, క్షేమంగా బస్సెక్కి సుఖవంతమైన ప్రయాణం చేసి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని వై. నాగిరెడ్డి ఐపీఎస్ నగరవాసులకు విజ్ఞప్తి చేశారు. నగర ప్రజలు ఈ సువర్ణవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ట్రాఫిక్ నియంత్రిస్తూ, పెట్రోల్ ఇబ్బందుల నుండి బయటపడాలని టీజీఎస్ఆర్టీసీ ఆకాంక్షిస్తోందని ఎండీ నాగిరెడ్డి రాష్ట్ర ప్రజలకు వివరించారు.

## నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం..





- క్యాసారం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ
- నిర్మాణానికి 15 లక్షల రూపాయల భారీ విరాళం
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- జయ జయ ధ్వానాల మధ్య విగ్రహ ప్రతిష్టాపన

**పటాన్చెరు, మార్చి 25 (నినాదం):** పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరో మారు తన దైవభక్తిని చాటుకున్నారు. నియోజకవర్గంలో పరమత సహనాన్ని పెంపొందిస్తూ సొంత నిధులతో దేవాలయాలు, మసీదులు. చర్చిల నిర్మాణానికి సొంత నిధులు కేటాయిస్తూ ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో పటాన్చెరు మండలం క్యాసారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం నిర్మాణానికి 15 లక్షల రూపాయల సొంత నిధులు అందించి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. బుధవారం నిర్వహించిన స్వామివార్ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథరెడ్డి, కృష్ణ యాదవ్, ప్రభాకర్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు .



## మణికొండ విద్యుత్ సమస్యలపై సీఎండీతో ఫెడరేషన్ బృందం భేటీ

**రాజేంద్రనగర్,మార్చి 25 (నినాదం):** మణికొండ ప్రాంతంలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 'ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్ మణికొండ' ప్రతినిధులు బుధవారం టీజీఎస్పీడీసీఎల్,సీఎండీ జితేష్ వి. పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఫెడరేషన్ అధ్యక్షుడు వంశీ నేతృత్వంలోని బృందం మణికొండ మౌలిక సదుపాయాల మెరుగుదలకు సంబంధించి పలు కీలక అంశాలను సీఎండీ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగు తున్న జనాభాకు అనుగుణంగా మణికొండకు ప్రత్యేక సబ్‌స్టేషన్, ఈదురు గాలులు, వర్షాల సమయంలో తరచుగా విద్యుత్ అంతరాయం కలుగుతోందని, దీనికి శాశ్వత పరిష్కారంగా అండర్ గ్రౌండ్ కేబులింగ్ వ్యవస్థను తీసుకురావాలని,రోడ్డు మధ్యలో, ఇరుకైన సందుల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని సీఎండీకి విన్నవించమన్నారు . ఫెడరేషన్ విన్నపాలపై సీఎండీ జితేష్ వి పాటిల్ సానుకూలంగా స్పందించారు. అండర్ గ్రౌండ్ కేబులింగ్ ప్రాజెక్ట్ రెండో దశలో మణికొండను చేర్చుతామని హామీ ఇచ్చారు. అలాగే, క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు త్వరలోనే మణికొండ ప్రాంతాన్ని సందర్శిస్తానని ఆయన వెల్లడించారు. ఇబ్రహీంబాగ్ డివిజన్ డీఈ రమేష్ చంద్ర



బృందం అందిస్తున్న చొరవను ఫెడరేషన్ అభినందించింది. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిని సీఎండీ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన కూడా అధికారుల పనితీరును అభినందించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ ప్రతినిధులు రాజశేఖర్, వెంకటేశ్వరరావు, బాబురావు, కృష్ణకుమార్, శంకర్ దేవ్, డా. పి. అవినాష్, వీరన్న, రామయ్య, కృష్ణమూర్తి, పులి మల్లికార్జున్, మోహన్ రెడ్డి, శర్మ తదితరులు పాల్గొన్నారు.

## చిట్కుల్‌లో శాస్త్రోక్తంగా సీత రామ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం





- ముగిసిన ద్విదినాత్మక ప్రతిష్ఠాపన క్రతువులు
- భక్తులకు దర్శనం ఇచ్చిన సీతా రాములు
- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామస్థులు, కాలనీవాసులు, భక్తులు



**పటాన్చెరు, మార్చి 25 (నినాదం):** ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ సొంత నిధులతో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జిటిఎన్ కాలనీలో నిర్మించిన శ్రీ హనుమ సమేత సీతా రామ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం కన్నులపండువగా ముగిసింది. గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా, బుధవారం తెల్లవారుజాము నుండే వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9:43 గంటలకు మృగశిర నక్షత్ర యుక్త వృషభ లగ్న సుముహూర్తాన స్వామి వారి యంత్ర స్థాపన, బింబ స్థాపన, శిఖర స్థాపన ఘట్టాలను అత్యంత వైభవంగా పూర్తి చేశారు. అనంతరం మూర్తులకు ప్రాణ ప్రతిష్ఠ గావించి, నేత్రోన్మీలనము నిర్వహించారు. ఆలయ నిర్మాణంతో పాటు కాలనీలో భక్తి భావాన్ని పెంపొందించేందుకు నీలం మధు ముదిరాజ్ తీసుకున్న ఈ చొరవను కాలనీ వాసులు కొనియాడుతున్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం మూర్తులకు ప్రత్యేక కళా కుంభాభిషేకము, శ్రీ సీతారామ స్వామి దేవతా అర్చనలు నిర్వహించారు. మహానివేదన, మంగళ నీరాజనాల అనంతరం భక్తులకు రక్షాధారణ, తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా రామనామ స్మరణతో చిట్కుల్ పుర వీధులు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, భక్తులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎస్ఈలో రావి దీప్తికి పీహెచ్.డీ



**పటాన్చెరు, మార్చి 25 (నినాదం):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థిని రావి దీప్తి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'వాహనాల ఇంటర్నెట్ లోకి తెలివిగా చొరబడటాన్ని గుర్తించే వ్యవస్థ (స్మార్ట్ ఇంట్రూషన్ డిటెక్షన్ సిస్టమ్) కోసం సమర్థవంతమైన అభ్యాస–ఆధారిత విధానం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న సీఎస్ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.హిమబిందు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ దీప్తి పరిశోధన, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంటర్నెట్ ఆఫ్ వెహికల్స్ (ఐఓవీ) పర్యావరణ వ్యవస్థలో చొరబాటు గుర్తింపు విధానాలను బలోపేతం చేయడానికి రూపొందించిన వినూత్న అభ్యాస–ఆధారిత ఫ్రేమ్ వర్కును అందిస్తుందని తెలిపారు. సైబర్ బెదిరింపులను గుర్తించడానికి, నిరోధించడానికి అధునాతన మెషిన్ లెర్నింగ్ పద్ధతులను అన్వయించడం ద్వారా అనుసంధానించిన వాహన నెట్ వర్కుల భద్రత, విశ్వసనీయత, సామర్థ్యాన్ని పెంచడం ఈ అధ్యయనం లక్ష్యమన్నారు. స్మార్ట్ ట్రాన్స్ పోర్టేషన్ సిస్టమ్ లలో సైబర్ సెక్యూరిటీ యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను ఈ పరిశోధన ప్రముఖంగా ప్రస్తావిస్తోందని తెలిపారు. సురక్షితమైన, మరింత స్థితిస్థాపకంగా ఉండే తెలివైన చలనశీల మౌలిక సదుపాయాలు (మొబిలిటీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్లను) నిర్మించడంపై విలువైన అవగాహనను కల్పిస్తుందన్నారు. డాక్టర్ దీప్తి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పరిశోధనలో, వృత్తిపరంగా ఆమె మరిన్ని విజయాలను సాధించాలని వారు అభిలషించారు.

## తై బజార్ వేలం పాట

### 10 సంవత్సరముల తర్వాత తైబజార్ వేలం

### సిద్ధరాములుకు సర్పంచ్ సన్మానం





**చేగుంట, మార్చి 25 (నినాదం):** మాసాయిపేట మండల కేంద్రంలోని మాసాయిపేట గ్రామపంచాయతీ దగ్గర తైబజార్ వేళం బుదవారం నాడు సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, తైబజార్ వేలం వేశారు. రూ.2లక్షల 83000, రూపాయలు తో, చిట్టిమిల్ల సిద్దిరాములు, వేలం పాటలో తైబజార్ వేలంను దక్కించు కున్నారు. అదేవిధంగా, గత పది సంవత్సరాల నుండి మాసాయిపేటలో గతంలో చిన్న చౌదరి సర్పంచ్ మధు సూదన్ రెడ్డి, చిన్న సన్న కారు రైతులు పంటలు పండించుకుని వస్తారని అందుకే మాసాయిపేటలో వాళ్ల నాన్న పేరు మీద పేదవారికి ఇబ్బందులు రాకూడదని జిల్లా అధికారులతో మాట్లాడుకొని గ్రామ పంచాయతీకి వచ్చే నిధులలో నుండి నుండి జీతం లో నుండి, గ్రామ పంచాయతీ సిబ్బందికి, తన సొంతంగా చూసుకునేవారు. అనంతరం అధికారులను మెప్పించారు. అనంతరం 10 సంవత్సరాలుగా జిల్లా అధికారులతో మాట్లాడుకొని, కాలం వెళ్ళదిశారు.తై బజార్ ఉండ కూడదని నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా నూతనంగా వచ్చిన ప్రభుత్వం పది సంవత్సరాల తర్వాత తై బజార్ కూరగాయల మార్కెట్ వేలం పాట ఆచార్యానికి గురిచేసింది, అని ప్రజలు అంటున్నారు.ఈ సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి, ఆధ్వర్యంలో మొదలు కావడంతో విశేషంగా మారింది గ్రామ ప్రజలు సర్పంచ్ తో ఎంపీడీవో అధికారులతో మాట్లాడుతూ తై బజార్ కూరగాయల మార్కెట్ లో అన్ని సదుపాయాలు ఉండాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాసాయిపేట ఉప సర్పంచ్ పసుల వెంకటేశం, ఎంపీడీవో జ్ఞానేశ్వర్, ఎంపీ ఓ నరేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాణిమ, వార్డు సభ్యులు, ఎర్ర స్వామి, జంగిటి కొండయ్య, ధనరాజ్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ ఊదండపురం నరసింహులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి, ముక్క దశరథ, దుంపల జైలు, దుంపల శ్రీనివాస్, తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, తెలంగాణ
26 మార్చి 2026

# ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గుత్తేదారు కుటుంబంతో ధర్నా

### పాత బిల్లుల చెల్లింపులపై ఆందోళన



**అశ్వాపురం, మార్చి 25 (నినాదం):** అశ్వాపురం మండలంలో పలు సంవత్సరాలుగా గుత్తేదారుగా వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్న జాలే శ్రీనివాస్ రెడ్డి తనకు సంబంధించిన పాత బిల్లులు చెల్లించకుండా అధికారుల నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆరోపిస్తూ బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కుటుంబ సభ్యులతో కలిసి ధర్నాకు దిగారు.గత ఎన్నో ఏళ్లుగా గ్రామ పంచాయతీల పరిధిలో చిన్నతరహా అభివృద్ధి పనులు నిర్వహించినప్పటికీ, వాటికి సంబంధించిన బిల్లులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని శ్రీనివాస్ రెడ్డి వాపోయారు. పలుమార్లు సంబంధిత అధికారులను సంప్రదించినప్పటికీ సరైన స్పందన లేకపోవడంతో ఆవేదనతో ఈ నిరసన చేపట్టాల్సి వచ్చిందన్నారు.ధర్నా సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పనులు పూర్తి చేసి అప్పులు చేసి జీవనం సాగిస్తున్నాం. కానీ బిల్లులు రాకపోవడంతో కుటుంబాన్ని పోషించడం కష్టమైపోయింది. వెంటనే బకాయిలు చెల్లించి మాకు న్యాయం చేయాలి" అని విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యులు కూడా ఈ సందర్భంగా తమ ఆవేదన వ్యక్తం చేస్తూ, అధికారులు స్పందించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సంఘటన మండలంలో గుత్తేదారుల సమస్యలను మరోసారి వెలుగులోకి తెచ్చింది. పాత బిల్లుల చెల్లింపుల్లో జాప్యం వల్ల అనేక మంది కాంట్రాక్టర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. సంబంధిత శాఖలు వెంటనే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు



**పాలేరు మార్చి 25( నినాదం):** ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి పడి తీవ్ర గాయాలైన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన షేక్ ఇమాంసాహెబ్ (40) అనే వ్యక్తి బుధవారం ఇంట్లో కొబ్బరికాయలు కోసేందుకు చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి జారి పడ్డాడు. దీంతో సదరు వ్యక్తి కి తీవ్ర గాయాలైయ్యాయి. ఘటనా స్థలం లో 108 సిబ్బంది ఈయంటీ వెంకట్, పైలెట్ పాలడుగు రామకృష్ణ ప్రథమ చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

# మామిండ్ల వీరయ్యపల్లిలో పశువులకు గాలికుంటు టీకాలు


### పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహణ



**నల్లబెల్లి, మార్చి 25 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని మామిండ్ల వీరయ్యపల్లి గ్రామంలో పశువులను గాలికుంటు వ్యాధి నుంచి రక్షించేందుకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక టీకా శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పశువులకు టీకాలు వేయడం ద్వారా వ్యాధి నియంత్రణకు చర్యలు చేపట్టారు.గ్రామంలో పశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గాలికుంటు వ్యాధి వేగంగా వ్యాపించే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయడం అత్యవసరమనిసూచించారు. రైతులు తమ పశువులకు సమయానికి టీకాలు వేయించుకోవడం ద్వారా నష్టాలను నివారించవచ్చని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థికాభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. పశువులు ఆరోగ్యంగా ఉంటే పాలు ఉత్పత్తి మెరుగుపడటంతో పాటు రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని వివరించారు. టీకా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది, మామిండ్ల వీరయ్యపల్లి సర్పంచ్ ఏడాకుల సరోజన సంపత్ రెడ్డి, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొని టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఆరోగ్య రక్షణ చర్యలు తరచుగా చేపట్టాలని కోరారు.

# రక్తదానం ప్రతిఒక్కరి బాధ్యత

### రక్తదానం ద్వారా సేవాభావం చాటుకున్న బీర్ల గణేష్



**చేవెళ్ళ, మార్చి 25( నినాదం):** అత్యవసర సమయంలో రక్తదానం చేస్తూ యువకుడు మానవత్వంతో ముందుకు వచ్చి తన మంచితనాన్ని చాటుకున్నాడు. బుధవారం చేవెళ్లలోని పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి బిం రక్తం అవసరమని తెలిసిన వెంటనే బీర్ల గణేష్ స్పందించి ఆలస్యం చేయకుండా రక్తదానం చేశాడు. దీంతో బాధితుడి కుటుంబానికి సహాయం అందింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ రక్తదానం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం అందరికీ లభిస్తుందని తెలిపారు. ఇప్పటికే ఎనిమిదిసార్లు రక్తదానం చేసినట్లు పేర్కొంటూ ఆరోగ్యంగా ఉన్నవారు ముందుకు రావాలని సూచించారు. రక్తదానంతో యువకుడి సేవాభావాన్ని వైద్యులు అభినందించగా స్థానికులు ప్రశంసించారు.

# నాగరాజుపల్లిలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

### ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చొరవతో ఈజీఎస్ నిధుల వినియోగం

### గ్రామాభివృద్ధికి కొత్త దిశ



**నల్లబెల్లి, మార్చి 25 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి కీలకమైన సీసీ రోడ్డు నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి చొరవతో ఈజీఎస్ నిధుల ద్వారా చేపట్టిన ఈ పనులు గ్రామ ప్రజలకు ఎంతో ప్రయోజనం,చేకూర్చనున్నాయి.గ్రామంలో అనేక కాలంగా రోడ్డు సమస్యలు నెలకొని ఉండగా, వర్షాకాలంలో బురద, గుంతల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు, రైతులు, మహిళలు రోజువారీ రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఈ సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రజాప్రతినిధులు, గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. సీసీ రోడ్డు పూర్తయిన తర్వాత గ్రామంలో రాకపోకలు సులభతరం కావడంతో పాటు, వర్షాకాల సమస్యలు గణనీయంగా తగ్గనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎరుకల లలిత రఘు, నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి, వై. నరసింహులు, అశోక్, శేఖర్ గౌడ్, భూక్య భాసింగ్, పబ్బు రాజేష్, బైరి వెంకటేశ్వర్లు, వల్లెపైడి బైరి అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు. గ్రామంలోని వార్డు సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామ ప్రజలు ఈ అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, మరిన్ని మౌలిక వసతులు కల్పించాలనీ ప్రజాప్రతినిధులను కోరారు.

# నల్లబెల్లిలో ఘనంగా అవియుక్త రెడ్డి జన్మదిన వేడుకలు

- మండల కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్
- నాయకుల సందడి




**నల్లబెల్లి, మార్చి 25 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువ నాయకుడు, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి తనయుడు దొంతి అవియుక్త రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి కేక్ కట్ చేసి అవియుక్త రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. యువ నాయకత్వం పార్టీకి బలం చేకూరుస్తుందని, ప్రజలకు చేరువై సేవ చేసే లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న దొంతి మాధవ రెడ్డి సేవలను కొనియాడుతూ, అదే మార్గంలో అవియుక్త రెడ్డి కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవ చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, యువత రాజకీయాల్లోకి రావడం ద్వారా ప్రజాసేవ మరింత విస్తృతమవుతుందని అభిప్రాయపడ్డారు. పార్టీ బలోపేతానికి యువ నాయకత్వం కీలకమని, అవియుక్త రెడ్డి భవిష్యత్తులో మంచి నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతి చరణ్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శి మాలోతు మోహన్, గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్, వెంగళదాసు, రమేష్, బాలాజీ నాయక్, సర్పంచ్ సిద్ధ సంతోష్, నాయకులు బత్తిని మల్లయ్య, పోగుల కుమారస్వామి, వైనాల పవన్, రఫీద్ నాయక్, పొలదాసరి రాము, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కార్యక్రమం సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకుంటూ, అవియుక్త రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామస్థులు, యువకులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.

# తెలంగాణ ప్రభుత్వం రైతంగం పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుంది





- బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్

**పాలేరు మార్చి 25( నినాదం):** తెలంగాణ ప్రభుత్వం లో రైతంగా పట్ల కక్షసాధిపుకి చర్యలకు పాల్పడుతుందని బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆరోపించారు రుణాల రికవరీ పేరుతో డీసీసీబీ అధికారులు రైతుల ఇళ్ల జాప్తులని వెంటనే ఆపాలి అని కోరుతూ బుధవారం నాడు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వివిధ డిమాండ్తో కూడిన వినతి పత్రాన్ని అందించారు. కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పుట్టా సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన రుణాలు ఇవ్వకుండా ప్రభుత్వం రైతాంగాన్ని ఇబ్బందులు గురి చేసే విధంగా ఇళ్లలో జప్తులకు పాల్పడుతుంది ఆరోపించింది.గత పదేళ్ళ క్రితం గేదల పేరిట రుణాలు ఇచ్చి సబ్సిడీలు ఇవ్వకుండా రైతులను మోసం చేశారని ఆరోపించారు రైతాంగానికి పూర్తి వ్యతిరేకంగా సీజన్ ప్రారంభమైనప్పటికీ మొక్కజొన్న వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం దారుణం అని అన్నారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా మండల నాయకులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, కొండా హర్షవర్ధన్, అల్లు కృష్ణరావు, కళ్యాణం నాగేశ్వరావు, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, తోగటి నాగ చారి, కొదమళ్ళ స్వామిదాస్, కొండా దనమూర్తి,తదితరులు పాల్గొన్నారు.


# కష్టకాలంలో తోడుగా నిలిచిన మున్నూరుకాపు సంఘం

- మృతుడి కుటుంబానికి రూ.11,500 సహాయం



**అశ్వాపురం, మార్చి 25 (నినాదం):** మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన సంగు కిరణ్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై మృతి చెందడంతో, ఆయన కుటుంబానికి అండగా మున్నూరుకాపు సంఘం ముందుకొచ్చింది.మృతుడి దశదిన ఖర్మల నిర్వహణకు అవసరమైన ఖర్చుల నిమిత్తం అశ్వాపురం మండల మున్నూరుకాపు సంఘం తరపున రూ. 11,500 ఆర్థిక సహాయాన్ని ఈరోజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు కమటం వెంకటేశ్వరరావు, యువజన సంఘం మండల అధ్యక్షుడు పర్వత నరేష్, సభ్యులు మామిడి శ్రీను, బచా వెంకటరమణ, తోట వేణు, దండి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతకు సన్మానం



**ధర్మారం :మార్చి 25(నినాదం) :** మండలంలోని మల్లాపూర్ బాలికల గురుకుల పాఠశాల కళాశాల మాజీ పేరెంట్స్ కమిటీ చేర్మెన్ సుంచు మల్లేశం కు ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్టం లోని తిరుపతి లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధ కృష్ణ చేతుల మీదుగా డాక్టర్ బీ ఆర్ అంబెద్కర్ జాతీయ అవార్డు అందుకున్న సందర్బంగా బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీత మల్లేశం ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..మల్లేశం చైర్మన్ గా ఉన్న కాలంలో పాఠశాల లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థుల సౌకర్యార్థం అనేక మౌలిక వసతులు కల్పించేందుకు ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెండ్ మోషన్ అలీ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీలత, రుసేంద్రమని, మమత,శోభ, ఎలక్ట్రీషియన్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మూడు చెక్కల పల్లెలో నూతన విద్యుత్ సౌకర్యాలు

### కరెంట్ పోల్లు ఏర్పాటు

### ప్రతి ఇంటికి ఉచిత మీటర్ల పంపిణీ



**నల్లబెల్లి, మార్చి 25 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని మూడు చెక్కల పల్లె గ్రామంలో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి కీలకమైన కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో నూతనంగా కరెంట్ పోల్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి ఇంటికి ఉచితంగా విద్యుత్ మీటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ ప్రారంభించి లబ్ధిదారులకు మీటర్లను అందజేశారు.గ్రామంలో విద్యుత్ సరఫరా సమస్యలనుపరిష్కరించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గతంలో తగిన పోల్లు లేకపోవడం, సరైన మీటర్లు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులుఎదుర్కొంటుండగా, ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసిన పోల్లు మీటర్లతో విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా ఉండనుంది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సౌకర్యాలు అందించడం తమ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు చేపడుతున్నామని, ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. ప్రజలు విద్యుత్‌ను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బొమ్మిడి శివారెడ్డి, పబ్బొజు నరసింహ చారి తదితరులు పాల్గొని సర్పంచ్‌ను అభినందించారు. గ్రామంలోని మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామ ప్రజలు ఈ సదుపాయాలపై హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.

# అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి



**పాలేరు మార్చి 25( నినాదం):** అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలని తిరుమలాపురం పంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్ సూచించారు.నేలకొండపల్లి మండలం లోని తిరుమలాపురం లోని అంగన్వాడీ కేంద్రం ను బుధవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. చిన్నారుల హాజరు పట్టిక ప్రకారం ఉన్నారా లేదా అని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వారి తో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. టీచర్, ఆయాలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.అంగన్వాడీ కేంద్రాల కోసం ప్రభుత్వం నిధులు పెంచాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు కేంద్రం లో అందించే పౌష్టికాహారం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులు కేంద్రాలలో ఉన్నంత సేపు ఇంటి వద్ద ఉన్న వాతావరణం కల్పించాలన్నారు. మెనూ ను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. కేంద్రంలో చిన్నారుల ను చేర్పించేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని సూచించారు. పౌష్టికాహారం కలిగిన ఆహారం ను మాత్రమే అందించాలని సూచించారు. చిన్నారుల తల్లిదండ్రులు కూడ కేంద్రంకు వచ్చి అందుతున్న పౌష్టికాహారం ను పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్, ఆయా తదితరులు పాల్గొన్నారు.

# నోట్ బుక్స్ మరియు విద్యాసామాగ్రి పంపిణీ



**పాలేరు మార్చి 25( నినాదం):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలోని ఎస్సీకాలనీలో 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థు లకు అపరమేధావి.గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో నోట్ బుక్స్ మరియు విద్యాసామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. సహాయగుణం అందరికీ అలవాడాలని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. పిల్లలందరూ బాగా చదువుకొని గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. చదువు ద్వారానే విద్యార్థులు అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు .ఇప్పటివరకు 27 వేదికల మీద స్కూల్ విద్యార్థులకు నోటుబుక్స్ మరియు విద్యాసామాగ్రి పంపిణీ చేశామని అభిమాన సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ సామాజికవేత్త బూర సైదారావు గౌడ్, రాష్ట్ర మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు బూర స్వరూపగౌడ్, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గురువారం । తెలంగాణ
26 మార్చి 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

### సింగరేణి ఆధ్వర్యంలో

## ఉచిత వృత్తి విద్యా శిక్షణ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి25(నినాదం):** నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కొత్తగూడెం ఏరియా జి.యం. ఎం. శాలేం రాజు తెలిపారు. జి.యం.ఆర్. వరలక్ష్మి సెంటర్ ఫర్ ఎంపవర్‌మెంట్ & లైవ్లీహుడ్స్ సహకారంతో నిర్వహించనున్న ఈ శిక్షణ కార్యక్రమాలు యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించి, భవిష్యత్తులో స్థిరమైన ఉపాధి అవకాశాలు అందించేలా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ప్రముఖ కంపెనీల సహకారంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కోర్సులు నిర్వహించబడతాయని, శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పించబడతాయని చెప్పారు. అదనంగా సాఫ్ట్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, బేసిక్ కంప్యూటర్ శిక్షణను నిపుణుల ద్వారా అందించబడుతుందని, కోర్సులు పూర్తిచేసిన వారికి ఇండస్ట్రీ గుర్తింపు పొందిన సర్టిఫికెట్లు ఇవ్వబడటంతో పాటు ఉద్యోగ అవకాశాల కల్పనలో కూడా సహకారం అందిస్తామని తెలిపారు. 18 నుండి 28 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ కోర్సులకు అర్హులని, డ్రైవాల్ & ఫాల్స్ సీలింగ్, వెల్డింగ్ & ఫ్యాబ్రికేషన్, ఆటోమొబైల్ & టూ వీలర్, గెస్ట్ సర్వీస్ అసోసియేట్, ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్, రిఫ్రిజిరేషన్ & ఎయిర్ కండీషనింగ్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, ఎక్స్కవేటర్ ఆపరేటర్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు కొత్తగూడెం ఏరియా సింగరేణి వి.టి.సి వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఎస్.ఓ టు జి.యం. ఎం. వెంకటేశ్వర రావు, కోటి రెడ్డి, ఏజీఎం పర్సనల్ జి.వి. మోహన్‌రావు, జి.ఎం.ఆర్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### బ్రహ్మంగారి ఆలయానికి రూ.లు 50,116 విరాళం అందజేసిన కౌన్సిలర్ హరిశంకర్ నాయుడు



**పెబ్బేరు మర్చి (నినాదం):** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.కార్యక్రమానికి హాజరైన మూడవ వార్డు కౌన్సిలర్ హరిశంకర్ నాయుడు తన తండ్రి కీ.శే. బోయ తోకల బాలస్వామి స్మారకార్థం రూ.లను 50,116 ఆలయ నిర్మాణ నిధికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కౌన్సిలర్ హరిశంకర్ నాయుడును శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వనం రాములు, పార్టీ నాయకులు విశ్వరూపం, మేకల ఎల్లయ్య, బిటి శివ, వడ్డే రమేష్, ఎంకె మూర్తి, ఆలయ కమిటీ సభ్యులు వీరబోజాచారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా 5 ఎకరాల వరకు విడుదల చేయాలి

### బీఎస్పీ ఉమ్మడి మండలాల ఇన్చార్జి ఏబి అశోక్ కుమార్

**అమరచింత మార్చి 25, (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న రైతు భరోసా ఎకరాకు కాకుండాఐదు ఎకరాల వారికి ఇవ్వాలని ఆత్మకూరు అమరచింత ఉమ్మడి మండలాల బీఎస్పిఇన్చార్జి ఏబి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆత్మకూరులో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 5 ఎకరాల లోపు ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసాకోసం ఎదురుచూస్తున్న రైతన్నలకు ఒక్క ఎకరాకు మాత్రమే వేసి మిగతా వారికిరైతు భరోసా రాకపోవడంతో రైతన్నలు నిరాశకు గురి అవుతున్నారని ఆయనఆరోపించారు . రైతన్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వంఒకటి నుండి ఐదు ఎకరాల లోపు ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని ఆయనప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉమ్మడి మండలాల వ్యాప్తంగా రైతులతో కలిసి ఆందోళనకు పూనుకుంటామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేద్దాం

### డ్రగ్స్, గంజాయి సరఫరా సమాచారం ఇస్తే 10 వేలు బహుమతి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**గద్వాలప్రతినిధి, మార్చి 25 (నినాదం) :** జిల్లాలో మత్తుపదార్థాల వినియోగాన్ని నిర్మూలించేందుకు సంబంధించి శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మత్తు పదార్థాల నివారణ పై నిర్వహించే నార్కోటిక్స్ మీటింగ్ లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. విద్యా సంస్థలు, గ్రామీణ ప్రాంతాల్లోనూ డ్రగ్స్, మత్తు పదార్థాల నివారణపై పెద్ద ఎత్తున అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్స్, అంగన్వాడి కేంద్రాల్లో, మహిళా సంఘాల సమావేశాల్లో కూడా డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించాలని,జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు సరఫరా అవుతున్నట్లు సమాచారం ఇచ్చే పౌరులకు రూ.10 వేల నగదు బహుమతి ఇస్తామని ప్రకటించాలన్నారు. అటవీ శాఖ అధికారులు కూడా ఎవరైనా, ఎక్కడైనా గంజాయి మొక్కలు పెంచుతుంటే నిఘా ఉంచి నిర్మూలించాలన్నారు. ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ నివారణపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డీఈవో విజయలక్ష్మి , డిడబ్ల్యుఓ సునంద, ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, ఎక్సైజ్ అధికారి సైదిరెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్, అటవీ, రెవెన్యూ, వైద్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు ఎన్నారై టీ షర్టుల పంపిణీ...



**మహాముత్తారం, మార్చి 25(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఎన్నారై జిల్లాల సమ్మిరెడ్డి అందించిన టీ షర్టులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన పూర్వ విద్యార్థి సమ్మిరెడ్డి 93 మంది విద్యార్థులకు చేయూత అందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, హెచ్ఎం ప్రభాకర్, డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి ఎంఈఓ రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయుడు మడక మధు, ఎన్నారై సోదరుడు జిల్లాల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు చేరువలో బ్యాంకింగ్ సేవలు...

### – డిజిటల్ సేవలను వినియోగించుకోవాలి: – జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో మంజూరు నగర్‌లో కొత్తగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మంజూరు నగర్‌లో ఎస్బీఐ బ్రాంచ్‌ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగంగాగ్రామీణ పట్టణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల విస్తరణ అత్యంత అవసరమనితెలిపారు. ఈ కొత్త బ్రాంచ్ ప్రారంభం ద్వారా స్థానిక ప్రజలకు సులభంగాబ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయని, ముఖ్యంగా రైతులు, చిన్నవ్యాపారులు మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనిపేర్కొన్నారు. అలాగే, డిజిటల్ బ్యాంకింగ్ సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతికతతో కూడిన సేవలు అందించడం ద్వారా సమయం ఆదా అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని ఈ బ్రాంచ్‌లో సేవింగ్స్ ఖాతాలు, రుణ సదుపాయాలు, డిజిటల్ లావాదేవీలు, ఏటీఎం సేవలు వంటి అన్ని రకాల బ్యాంకింగ్ సేవలుఅందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చడంలో ఈ బ్రాంచ్ కీలక పాత్ర పోషిస్తుందని అయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్డియం తిరుపతి, డిజిఎం గన్ శ్యాం సోలంకి, ఆర్ ఎం సుబ్బారావు, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నూతన దేవాలయ, ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవాలు







**పెబ్బేరు మర్చి 25 (నినాదం):** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ఉన్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాచీన ఆలయాల్లో ఒకటైన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో పునః ప్రతిష్ఠ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పాత ఆలయ నిర్మాణంపై నూతనంగా గర్భగుడులను నిర్మించి, కాశీ విశ్వేశ్వర లింగం, శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాములు, మహాకాళికాదేవి, శ్రీ గాయత్రి సమేత విశ్వకర్మ స్వామి, నాగదేవత విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాలు వేదమంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిగాయి.

ధ్వజస్థంభ ప్రతిష్ఠను సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కేవలం విశ్వబ్రాహ్మణులకు మాత్రమే కాకుండా సమస్త విశ్వానికి మార్గదర్శకుడని పేర్కొన్నారు. నూతన ఆలయంలో పలు దేవతా విగ్రహాలను ప్రతిష్ఠించడం ద్వారా పెబ్బేరు పట్టణానికి ఆధ్యాత్మికంగా మరింత శోభ చేకూరిందని తెలిపారు. ప్రతిష్ఠ అనంతరం పూర్ణాహుతి, మహానివేదన కార్యక్రమాలు నిర్వహించగా, అనంతరం శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవం విశేషంగా ఆకట్టుకుంది. మహామంగళహారతితో కార్యక్రమాలు ముగిశాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహోత్సవాల్లో ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రీన్ సలాడ్ ఫ్రూట్ సలాడ్లపై అవగాహన



**మహాదేవపూర్ మార్చి 25,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో గ్రీన్ సలాడ్ ఫ్రూట్ సలాడ్ లపై విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. బుధవారం జాతీయ పర్యావరణ విద్యలో భాగంగా సలాడ్ మేకింగ్ మిల్లెట్ ఫుడ్స్ పై వర్క్ షాప్ ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఎన్జీసీ ఇన్చార్జి లు ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి లు విద్యార్థులకు గ్రీన్ సలాడ్స్ ఫ్రూట్స్ సలాడ్స్ చిరుధాన్యాల పట్ల అవగాహన కల్పించారు. మిల్లెట్ లో గణనీయంగా విటమిన్స్ ఉంటాయని విద్యార్థులందరూ కనీసం రోజుకు ఒక పూట ఆహారం తీసుకుం టే పర్యావరణానికి మేలు జరుగుతుందని అన్నారు. తయారు చేసిన సలాడ్స్ ను విద్యార్థులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజయ్య పిడి రమేష్.లచ్చయ్య, అనిల్ కుమార్,సమ్మయ్య. షాజహా బేగం, కవిత, కిరణ్ కుమార్, కోటేష్.శ్రీనివాస్. వెంకటేశ్వర్లు.విద్యార్థులు పాల్గొన్నారు.

## విత్తన బంతులతో అడవుల పెంపు ఎఫ్ ఆర్ ఓ రవి




**మహాదేవపూర్ మార్చి 25, (నినాదం):** విత్తన బంతులతో అడవులను పెంపొందించవచ్చని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఎఫ్ఆర్ఓ రవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నేషనల్‌గ్రీన్ కార్ప్స్ కార్యక్రమంలో భాగంగా హరిత టీచర్లు వసుదప్రియ, మడక మధు,లీలారాణి ఆధ్వర్యంలో విత్తన బంతులు విద్యార్థులతో తయారు చేయించారు. ఈకార్యక్రమంలో హాజరై ఎఫ్ ఆర్ ఓ రవి మాట్లాడుతూ విత్తన బంతులువేయటం వల్ల అడవులు భారీగా పెంపొందించవచ్చని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ విత్తన బంతులను రోడ్ల పక్కన చెరువుగట్లపై చల్లడం ద్వారా నేలకోతను అడ్డుకోవచ్చని జీవవైవిధ్యాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఎఫ్ఎస్ అధికారి చంద్ర సింగాల్, ఉపాధ్యాయులు సరిత, సుధారాణి, సరితా దేవి, ఓలీ పాషా, వీరేశం, సమ్మయ్య, రజిత, షాహిదా బేగం, ప్రసూన, దీపిక, పూర్ణిమ, ఆంజనేయులు, అజ్మత్ పాషా, డిప్యూటీ రేంజ్ అధికారి రాజేశ్వరరావు, బీట్ ఆఫీసర్ సదానందం తో పాటు పలువురు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్లలో అవకతవకలకు తావివ్వొద్దు



**నూతనకల్.మార్చి 25 (నినాదం):** నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు.మొదటగా మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ ను పరిశీలించి నీళ్లు సరిగా వస్తున్నాయా లేదా అని, ఇక్కడి నుండి అన్ని గ్రామాలకు నీళ్లు వెళుతున్నాయ అడిగి తెలుసుకున్నారు.వేసవికాలం కావడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.. స్థానిక యువకుడు బత్తుల మధుసూదన్ గత కొన్ని సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో ఒక కాలును పోగొట్టుకొని ఇబ్బంది పడుతుండడంతో వెంటనే పింఛన్ ఇప్పించాలని ఎంపీడీవో సునీతను ఆదేశించారు.గ్రామం నుండి మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి గుంటలమయం కావడంతో ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈనాటి కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు,సర్పంచ్ నరసమ్మ, కార్యదర్శి గంగరాజు,మిషన్ భగీరథ సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

## ఏప్రిల్ మాసం మహనీయుల మాసంగా ప్రకటించాలి..

### కెవిపిఎస్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ డిమాండ్. కరపత్రాలు విడుదల చేసిన మాజీ కౌన్సిలర్ బచ్చన్న యాదవ్.



**నాగర్ కర్నూల్ మార్చి 25 ( నినాదం) :** ఏప్రిల్ 11న జ్యోతిరావు పూలే జయంతి ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి లను పునస్కరించుకొని ఏప్రిల్ మాసం మహనీయుల మాసంగా ప్రకటించాలని కెవిపిఎస్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో కుల రహిత సంస్కృతిక ఉత్సవాల సన్నాహక సమావేశం కరపత్రం మాజీ కౌన్సిలర్ బుచ్చన్న యాదవ్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ దళితులకు ఉపయోగకరంగా ఉంటుందని వివక్షత అంటరానితనం రూపుమాపడం కోసం చేస్తున్న కార్యక్రమం చాలా సంతోషమని అభినందించారు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశు రాములు మాట్లాడుతూ కంప్యూటర్ యుగంలో కూడా అంటరానితనం రోజురోజుకు కొనసాగుతుందని దీని నిర్మూలించడానికి రెవెన్యూ అధికారులు పోలీసు యంత్రాంగం ప్రతినెల పౌర హక్కుల దినోత్సవం ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు.

సంస్కృతిక ఉత్సవాలు గ్రామ గ్రామాన నిర్వహించా లని దళితులను చైతన్యం చేయాలని కోరారు నాగర్ కర్నూల్ జిల్లా స్థాయిలో కులరహిత సంస్కృతిక ఉత్సవాల సన్నాక సమావేశం లో దళిత సంఘాలు దళితులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న

తెలంగాణ సాహితి ప్రవంతి జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్ ఖాన్ మహేంద్ర నాథ్ యువజన సంఘం కార్యదర్శి కుంకేశ్వరం శ్రీనివాసులు యాదవ జెసి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివశంకర్ యాదవ్ కెవిపిఎస్ నాయకులు మద్దిలేటి డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపూర్ మధు కెవిపిఎస్ నాయకులు మల్లికార్జున్ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ బ్యాంకర్లు రుణాలు అందించాలి

### కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




**గద్వాల ప్రతినిధి మార్చి 25 (నినాదం) :** అర్హులైన వారందరికీ బ్యాంకర్లు విరివిగా రుణా లు అందించాలని కలెక్టర్ రిజ్వాన్ భాష పేర్కొన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా డిసిసి డిఎల్ఆర్సి కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన, ఇతర రుణ లక్ష్యాలపై బ్యాంకింగ్ పనితీరును సమీక్షిస్తూ, అన్ని బ్యాం కులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యా లను తప్పనిసరిగా సాధించాలని, రుణాల మం జూరులో సమతుల్యత అవసరమని అన్నారు. పీఎం ఈజిపి, ముద్ర, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కార్పొరేషన్, తదితర రుణాల లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అర్హులైన లబ్ధిదా రులకు ఈనెల 31 లోగా పిఎంఎఫ్ఎంఈ లోన్స్ మంజూరు చేసి లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. ఆర్థిక అక్షరాస్యతపై గ్రామాల్లో అవగా హన పెంచాలని, బ్యాంకింగ్ సదుపాయాలను మరింత విస్తరించాలని సూచించారు. వ్యవసా య, అనుబంధ రంగాలకు రుణాల విషయంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, రైతులకు సులభంగా రుణాలు అందేలా బ్యాంకులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ గృహాల నిధుల నుండి బ్యాంకర్లు మానవతా దృక్పథంతో వ్యవహరించి రికవరీ చేయరాదని సూచించారు. అనంతరం నాబార్డ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ, అనుబంధ రంగాల రుణాల లక్ష్యాలపై, ఇతర అంశాలపై ముద్రించిన పిఎల్ పి (పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్) పుస్తకాలను కలెక్టర్ బ్యాంకర్లతో కలిసి విడుదల చేశారు.ఈ సమావేశంలో ఆర్బిఐ ప్రతినిధి లక్ష్మి శ్రావ్య, నాబార్డ్ డీడీఎం మోహన్ రెడ్డి, ఎల్డిఎం శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా బ్యాంకుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల మధ్య విభజన వద్దు



**ఖమ్మం, మార్చి25(నినాదం ):** పెన్షనర్ల మధ్య విభజన వద్దు కేంద్ర ప్రభుత్వం 2025 మార్చి 25న పార్లమెంటులో ఆమోదించిన పెన్షన్ వ్యాలిడిషన్ చట్టం పెన్షనర్ల మధ్య విభజన ఉంటుందని అందువలన వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆయా మండల తహసిల్దార్ కార్యాలయాల మరియు ఖమ్మం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద పెన్షనర్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా ఈరోజు పెన్షనర్లు ఆందోళన చేపట్టారు. పెన్షన్ వ్యాలిడిషన్ చట్టం ఆమోదించిన మార్చి 25న నిరసన దినంగా పాటించి భారత ప్రధానమంత్రి కి జిల్లాలోని అన్ని మండలాల ద్వారా మహా విజ్ఞాపన పత్రాన్ని పంపించారు. చట్టం రద్దు కోరుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వందలాదిమంది పెన్షనర్లు ఈరోజు నల్లబ్యాడ్జీలు ధరించి వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని పెన్షనర్ల మధ్య విభజన వద్దని పెన్షన్ హక్కుకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఫ్ల కార్డులు చేతగోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వర్లు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య టి వేణు మాట్లాడుతూ పెన్షనర్లను గ్రూపులుగా విభజించి పెన్షన్ సవరణలను అర్హత ఉన్నవారికి ఎప్పటినుండి పెన్షన్ సవరణలు ఎప్పటినుండి అమలు చేయాలని అధికారం కేంద్ర ప్రభుత్వం లో ఉందని ఇది గతంలో నకారా గారు సాధించిన న్యాయ పోరాటానికి వ్యతిరేకమని అందువలన వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దుచేసి పెన్షనర్ల హక్కులను కాపాడాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కు ప్రధానమంత్రి పంపించే వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక కార్యదర్శి వెంకట్ నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు పి సాంబశివరావు ఆర్ దుర్గా దేవి జిల్లా కార్యదర్శి టి జనార్దన్ రావు కాజా మొయినుద్దీన్ పి జానయ్య జిల్లా నాయకులు బి ఉపేందర్ రావ్ సి బాబురావు నగర శాఖ నాయకులు పి బసవరావు వెంకటేశ్వర్లు రాధాకృష్ణ రమేష్ ఆదినారాయణ సిహెచ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

### విద్యారంగ సమస్యల పరిష్కారం కోరితే అక్రమ అరెస్టులా?

### విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటు

### విద్యార్థి ఉద్యమకారులను బేషరతుగా విడుదల చేయాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్



**భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి, మార్చి25 (నినాదం):** అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని, ప్రజాపాలనలో ప్రజాస్వామ్యం కూని అవుతోందని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ మండిపడ్డారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ 'చలో అసెంబ్లీ' పిలుపునిచ్చిన నేపథ్యంలో, విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సగం పాలనా పూర్తిచేసుకుంటున్నప్పటికీ హామీలు ఆచరణకు నోచుకోవడం లేదని, ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ బకాయిలు విడుదల చేయడం లేదని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్ల డైట్, కాస్మోటిక్ చార్జీలు ఆరు నెలలకోసారి వస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారని ఆయన ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ప్రకటన తప్ప క్షేత్రస్థా యిలో పని జరగడం లేదని, శిథిలావస్థలో ఉన్న హాస్టళ్లకు సొంత భవనాలు ఏవని నిలదీశారు. కేవలం 40 కోట్లతో కాకతీయ యూనివర్సిటీ ఎలా ముందుకు సాగుతుందని, ప్రైవేట్ ఫీజుల నియంత్రణ చట్టం ఎక్కడ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖకు ప్రత్యేకంగా మం త్రిని కేటాయించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని, రాష్ట్రంలో విద్య తెలిసిన మంత్రి లేరా అని దుయ్యబట్టారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, రేవంత్ రెడ్డి తీరుకు విద్యార్థులు భవిష్యత్తులో రిటర్న్ గిఫ్ట్ ఇస్తారని హెచ్చరించారు. తక్షణమే విద్యార్థి నాయకులను విడుదల చేసి, విద్యా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

